








# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 24, జూన్, 2023 | 16 పేజీలు


## అమరవీరులకు నివాళ్లర్పించిన ఎర్రబెల్లి



16 లో..





















## డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య



2లో.. ఇన్విజిలేటర్ కొట్టాడని విద్యార్థి బంధువుల ఆరోపణ







# పోడు సాగుదారులకు ఏకకాలంలో పట్టాలు పంపిణీ చేయాలి

**-టీపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ**

**ఎంపీ మిడియం బాబురావు డిమాండ్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పోడు సాగుచేసుకుంటున్న రైతులకు ఏకకాలంలో పట్టాలు పంపిణీ చేయాలని టీపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ మిడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మిడియం బాబురావు మాట్లాడుతూ .. తరతరాలుగా పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులందరికి ఏకకాలంలో ఒకేసారి పట్టాలు పంపిణీ చేయాలని వారందరికి రైతుబంధు వర్తింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సొంత స్థలం ఉన్న ప్రతి లబ్ధిదారులకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని, ఉపాధి కూలీలకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని, అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతులందరికి బ్యాంకు మంజూరు చేయాలని, రైతులకు ఎరువులు, పురుగుమందులు సబ్సీడీలో అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, వ్యకాస మండల అధ్యక్షుడు సోయం వీర్రాజు, సోయం లక్ష్మీనర్సు, పలువురు రైతాంగం పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్ధి ఆత్మహత్య

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సంపేటలో చర్చనీంశమైంది. విద్యార్థి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన భూక్యా సాయికుమార్ నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండోవ సంవత్సరం చదువుతున్నాడు. అతడు పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ఎగ్జామ్స్ సెంటర్‌లో సెమిస్టర్ పరీక్షలకు హాజరవుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం విద్యార్థి పరీక్ష రాస్తుండగా మాస్ కాపీయింగ్ చేస్తున్నాడన్న కారణంతో ఇన్విజిలేటర్ కొట్టాడని దీంతో మనస్థాపం చెందిన విద్యార్థి వరంగల్ చేరుకొని అక్కడ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. సాయికుమార్ మృతదేహంతో కళాశాల వద్ద ఆందోళన నిర్వహించారు.

**డిగ్రీ విద్యార్థికి న్యాయం చేయాలి... విద్యార్థి సంఘాల డిమాండ్...**

మృతిచెందిన విద్యార్థి సాయికుమార్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎబివిఎస్ఎఫ్, ఏఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతిపూ సమగ్ర విచారణ జరిపించి మృతికి కారకులైన డిపార్టుమెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. విద్యార్థిని బలిదీసుకున్న ఇన్విజిలేటర్‌కు యాజమాన్యం వంత పలకడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంల నాయకులు బొట్ల నరేష్, దిడ్డి ప్రార్థసారథి, గుర్రం అజయ్, మొగిళిచర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఉన్నది గిరిజనుల కోసమేనా?

**-సిపిఐ మండల కార్యదర్శి ముట్వా వెంకటేశ్వరరావు**

సారపాక, ప్రభాతవార్త:



మండలంలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీలోని శ్రీరాంపురం ఎస్టి కాలనీ స్కూలును శుక్రవారం సిపిఐ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ముట్వా వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. సారపాకకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీరాంపురం ఎస్టి కాలనీలో 100 గిరిజన కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకొని ఆధార్ కార్డు, రేషన్ కార్డు అన్ని ఆధారాలతో గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. గిరిజనులకు కనీసం వారికి మౌలిక వసతులు కూడా లేవని, ఇప్పటికి కరెంటు లేక చీకటిలోనే ఉంటున్నారని, రోడ్డు సౌకర్యం లేక గతంలో ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గం మధ్యలోనే ఇద్దరు చనిపోయారని, వారికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ కూడా ఏమి పట్టించుకోవడం లేదు అన్నారు. ఓట్లు వేయడానికి పనికి వచ్చిన వీరు అభివృద్ధికి పనికిరారా అని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అవుతున్న గిరిజనుల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు చదువుకోవడానికి సరైన స్కూల్, అంగన్వాడీ కేంద్రం అందుబాటులో లేదని ఆయన అన్నారు. స్వచ్ఛంద సంస్థ వారు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్కూలు ఉన్న కూడా వర్షాకాలంలో వర్షం వస్త వర్షం నీరు మొత్తం స్కూల్లోనే చేరుతుందని, ఇప్పటికైనా పై అధికారులు కలగచేసుకుని గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరాల శ్రీనివాసరావు, జహీర్, వంకాయలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ్‌నాయక్ జన్మదిన వేడుకలు

ఇల్లెందు రూరల్, జూలై 23 - ప్రభాతవార్త:



మండలంలోని వేములవాడ గ్రామ పంచాయతీలోని ఆంజనేయపురం అభయాంజనేయస్వామి ఆలయంలో చుట్టుపకనకల ఉన్నటువంటి ప్రజలు భూక్యా సంజీవ్‌నాయక్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాలకు ఆర్థిక సాయం చేసి ప్రజల మనస్సును చూరగొన్న గొప్ప నాయకుడు సంజీవ్‌నాయక్‌గా ప్రజలగుండెల్లో నిలిచిపోయి ఉన్నటువంటి వ్యక్తి అంటూ ప్రజలు, అభిమానులు కొనియాడారు.

## రెండవ రోజు విస్తృతంగా సాగిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా మహాజన్ సంపర్క్ భాగంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని రెండో రోజు ప్రారంభించి ప్రతి గడపగడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రములను, స్టిక్కర్లను అందజేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ పథకాలును వివరించారు. 9 సంవత్సరాలలో సేవా సుపరిపాలన ద్వారా పేదలకు సంక్షేమ నిత్యం అందుబాటులో ఉంటూ పనిచేస్తుందని అన్నారు. ప్రతి వ్యక్తి ద్వారా ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ 9090902024 ఫోన్ నెంబర్‌కు మిస్ట్ కాల్ ఇచ్చి మద్దతు తెలుపవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు, బెహరా జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, మండలం అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిసి కేశవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, దళిత మోర్చా మండల అధ్యక్షులు వి.క్రాంతిబాబు, గడ్డం శ్రీహరి, మండల కమిటీ ఉపాధ్యక్షులు అల్లాడి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, సాయి లక్ష్మణ్, ఓ.సాయి, రాము, మోహన్ కృష్ణ, దురుసోజు పాండురంగ చారి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూములు కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తూ భగవాన్‌రెడ్డికి వినతి పత్రం, వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు. అనంతరం మార్కెట్ సెంటర్ నుండి తహసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా ప్రదర్శనగా నినాదాలు ఇస్తూ డబుల్ బెడ్ రూములు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. అర్హత కలిగిన నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వ్యకస మండల కార్యదర్శి భయ్యా రాము, ఐద్వా మండల కార్యదర్శి పాపినేని సరోజన, వ్యకాస మండల అధ్యక్షులు ఎస్‌కె.అబిద, సిఐటియు కన్వీనర్ తిరుపత య్య, కొమర్రాజు, సత్య నారాయ ణ, వై.అప్పారావు, మానురు నాగేశ్వరావు, విలాసాగర్ రజిని, చంద్ర, కమటం మరియమ్మ, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ.1.5లక్షల విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచల జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ సాయిబాబా వారి మందిరానికి హైదరాబాదులో నివాసం ఉంటున్న పెద్దిరెడ్డి బాల నాగేందర్ రావు, ప్రేమ కుమారి దంపతులు, వారి కుమారుడు కోడలు పెద్దిరెడ్డి విశ్వానాథ్- సింధు, పులిజాల శోభారాణి కలిసి బాబా వారికి నూతనంగా చేయించ తలపెట్టిన స్వర్ణ సింహాసనం, మకర తోరణం(బంగారు పూతతో)నకు లక్షన్నర విరాళంను అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తికి అందించారు. వీరితోపాటు సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. విరాళం అందించిన దాతలను శాలువాలతో సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందించారు. అర్చకులు దాతలను ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో పోలీసు టీం విజయం

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్న కృష్ణారావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ఫ్రెండ్స్ యూత్ టోర్నమెంట్ పోటీలలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో దబ్బనూతుల టీంపై దుమ్ముగూడెం పోలీసు టీం విజయం సాధించింది. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆవరణలో దుమ్ముగూడెం - చర్ల మండలాలకు చెందిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్నాయి. శుక్రవారం దబ్బనూతుల వర్సెస్ దుమ్ముగూడెం పోలీసు టీం మధ్య జరిగిన క్రికెట్ పోటీల్లో తొలుత బ్యాటింగ్ దబ్బనూతుల టీం 68 పరుగులు చేయగా 69 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన దుమ్ముగూడెం పోలీసు టీం మూడు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రతిభ కనపరిచిన పోలీసు టీం నుండి కృష్ణారావుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలింపు

**-డిడి తీసేదీ ఒకటి ... రవాణా చేసేది 2 ట్రాక్టర్లు -వై బిల్లులు ఇవ్వని వైనం**

**-తహసిల్దార్ చేపిందే వేదం అంత నా ఇష్టం**



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యాజమాన్యంతో స్థానిక తహసిల్దార్ తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ జంపన్న వాగు నుండి ప్రతినిత్యం పదుల సంఖ్యలో స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ట్రాక్టర్ యజమానులతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారులు నామమాత్రంగా డీడీలు తీస్తూ ట్రాక్టర్లకు ఎలాంటి వేబీలు ఇవ్వడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అధికారులు కొంతమంది ట్రాక్టర్ యజమానులతో ముందస్తుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పేరుకు మాత్రమే బయటికి కనపడడానికి డీడీ తీసి, అటి డిడిను అధికారులకు అప్ప జెప్పి యదేచ్ఛగా వారి ఇష్టానుసారంగా రెండు ట్రాక్టర్ల ద్వారా ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు వారి ఇష్టం వచ్చినట్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఒక్క రోజుకు రూ.2700 డిడి మాత్రమే చెల్లించి, పది నుంచి 15 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలించి సోమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి వే బీలు ఇవ్వకుండా తహసిల్దార్ చెప్పిందే విధంగా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. మండల కేంద్రంలో జంపన్న వాగులో శుక్రవారం ఇసుక అక్రమ రవాణా జరుగుతుండగా తహసిల్దార్ వీరస్వామి ఇలాంటి వేబీలు లేని ట్రాక్టర్లను పట్టుకొని వదిలిపెట్టడం వెనుక అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. నూతనంగా తహసిల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు రెవెన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో అక్రమ ఇసుక రవాణా అక్రమ మట్టి దందాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, మండలంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. జిల్లా ఉన్నతాధికారులు పూర్తి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయా ప్రజాసంఘాల నాయకులు, గ్రామప్రజలు కోరుతున్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన రజక సంఘం నాయకులు



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన తడిగొప్పుల వీరమ్మ అనే పేద వృద్ధురాలు మండల రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు కాల్వ మధు, రజక యువజన సమితి జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ కిషన్, రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి, జాగృతి యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ రాసమల్ల శ్రీనివాస్, నేరేళ్ళ సంతోష్ కుమార్, పావురాల క్రాంతి, కల్లెపల్లి కిరణ్, పావుల శ్రీనివాస్, దండు కొమురయ్య, నాంపల్లి వీరమల్లు, దండు పెద్ద రవి, నేరేళ్ళ సదయ్య, కాల్వ రవి, దండు చిన్న రవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అవార్డులు సాధించిన ఉపాధ్యాయరాలిని అభినందించిన ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం రామన్నపేట జడ్పి హైస్కూల్ లో హిందీ పండిత్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల సదాలక్ష్మి పలు సామాజిక, మానవత్వ హక్కుల కోసం చేస్తున్న కృషిని గుర్తించి అనేక అవార్డులు పొందడం పట్ల చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ అభినందించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సమాజ సేవ, సామాజిక బాధ్యతలు హక్కులపై ఇటీవల ఉపాధ్యాయురాలు సదాలక్ష్మికి హైదరాబాద్ గాన సభ వేదికపై ఏపిజే అబ్దుల్ కలాం అవార్డు, డాక్టరేట్, నెల్సన్ మండేలా అవార్డులు సాధించడం పట్ల ఎమ్మెల్యే రవి శంకర్ ప్రశంసిస్తూ ఈ మేరకు సదాలక్ష్మిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవి పాల్గొన్నారు.

## ఈనెల 25న విజయవాడలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సమావేశం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ స్థాయి సమావేశంతో పాటు అవార్డు ఫంక్షన్ ఈనెల 25 ఆదివారం విజయవాడలో జరుగుతుందని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్‌రావు ప్రకటనలో తెలిపారు.విజయవాడలో మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో సమావేశం జరుగుతుందని ఇందులో జాతీయ చైర్మన్ సంపత్‌కుమార్,వైస్ చైర్మన్ కృష్ణ కిషోర్‌తో పాటు జాతీయ,రాష్ట్ర స్థాయి సంఘం నాయకులు,ఇతర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు.కావున సంఘం భాధ్యులు,సభ్యులు హాజరై నాయకులు ఇచ్చే ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకొని సమాజానికి అందించాలని శ్రీనివాస్‌రావు కోరారు.

## ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కొరకు జూన్ 28న జగిత్యాలలో జాబ్ మేళా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లో గల ప్రముఖ ఫార్మా కంపెనీ అయినటువంటి ఎమ్ఎస్ఎన్ లాబోరటోరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల జూన్ 28 తేదినా జగిత్యాలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి ఇంటర్వ్యూలు జరుగునని నోడల్ అధికారి,బి.నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థతలు ఇంటర్మీడియట్ ఎంపిసి,బైపిసి 2022-23 విద్యా సంవత్సరంలో పాసైన అభ్యర్థులకు మాత్రమే పురుషులు,స్త్రీలు 20 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులు.వేతనం 11,000/- నెలకు ఉంటుందని అన్నారు.సబ్సిడీస్ క్యాంటీన్ హాస్టల్ వసతి కలదని తెలిపారు.కంపెనీ నుండి ఫ్రీ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు.సెలెక్ట్ అయిన విద్యార్థులకు కంపెనీ వారి నిధులచే ప్రముఖ యూనివర్సిటి నుండి 3 సంవత్సరాల డిగ్రీ చదివించబడుతుంది.మరిన్ని వివరాలకు సంప్రదించండి 9182063878.

## ఉపాధ్యాయ దంపతుల ఔదార్యం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
తిప్పన్నపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు శుక్రవారం రోజున అవోపా జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు అయిత అనిత మోటూరి శ్రీనివాస్ ఉపాధ్యాయ దంపతులు రూ.10 వేలు విలువగల నోటుబుక్కులను,పెన్నులను అందించారు. జగిత్యాల ఎమ్ఈవో గాయత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా ఉండటం వీరి సహృదయానికి తార్కాణం అంటూ వారి ఉదారస్వభావాన్ని కొనియాడారు.గ్రామ సర్పంచ్ రౌతు జయ,ఎంపిపి ములాసపు లక్ష్మిలు వీరి సేవాభావం స్ఫూర్తిదాయకమని అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఇసుక లారీ.. ఒకరు మృతి




**చిల్పూర్, జూన్ 23 ప్రభాతవార్త :**
ఇసుకలారీ ట్రాక్టర్‌ను ఢీకొట్టిన సంఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ సమీపాన హైవే రోడ్డు హన్మకొండ -హైదరాబాద్ వెళ్లే హైవే రూట్‌లో శుక్రవారం తెల్లవారుజామున చిన్నపెండ్యాల ఎల్లమ్మ గుడివద్ద మల్కాపూర్ గ్రామానికిచెందిన కనకం అఖిల్(22), వెంకటసాయిచంద్ర(30) ఇద్దరు కలిసి భూపాలపల్లి నుంచి మల్కాపూర్‌కు ట్రాక్టర్ తేవడానికి వెళ్లి తిరిగి వస్తుండగా చిన్న పెండ్యాల రహదారిపై అతివేగంతో టీఎస్07 యుఎఫ్456 నంబరుగల ఇసుకలారీ ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో కనకం అకిల అక్కడికక్కడే మృతిచెందగా వెంకటసాయిచంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతిచెందిన అఖిల్‌ను, తీవ్రంగా గాయపడిన వెంకటసాయిచంద్రను ఎంజీఎంకు తరలించినట్లు ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్ తెలిపారు.

## మల్యాలలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**మల్యాల, ప్రభాత వార్త:**
కాశ్మీర్ ను మనం భారతదేశంలో కలపడానికి కోసం అఖండ భారత్ ధ్యేయంగా ఎక్ దేష్మే ధోనిశన్, దో విదాన్, దొ ప్రదాన్ నహి చలాగా అని ప్రాణాలు అర్పించిన భరతమాత ముద్దుబిడ్డ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి మల్యాల మండల బిజెపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గొండ్ల శీను, సైదులు, గంగాధర్, చక్రం, నీలం రవి, రాజు, వేణు, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ మొక్కల వలన రైతులకు అధిక లాభం

**- హార్టికల్చర్ అధికారి జ్యోతి**

**ఓదెల, ప్రభాత వార్త:**
ఆయిల్ ఫామ్ మొక్కల వలన రైతులకు అధిక లాభం పొందవచ్చునని హార్టికల్చర్ అధికారి జ్యోతి తెలిపారు. మండలంలోని మడక గ్రామంలో నోముల వనరెడ్డి వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో మడక గ్రామ రైతు నోముల వనరెడ్డి యొక్క రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి జ్యోతి మాట్లాడుతూ.... రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలు పెట్టడం వలన తక్కువ పెట్టుబడితో లాభం పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి హార్టికల్చర్ అధికారి జ్యోతి, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ సంధ్య, సతీష్, ఓదెల ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, ఫినోలెక్స్‌ఫీల్డ్ ఆఫీసర్ ఎంపిటిసి నోముల పద్మావతి, ఇంద్రరెడ్డి, ఉప సర్పంచ్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కొయ్యూర్ పోలీసుల శ్రమదానం..

మల్హర్‌రావు, జూన్ 23, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు పోలీసులు రోడ్ల ప్రమాదాల నివారణకు శ్రమదాన కార్యక్రమాన్ని ఎస్ఐ నరేష్ ఆదేశాల మేరకు శుక్రవారం ఏఎస్ఐ కుమార స్వామి ఆధ్వర్యంలో పివినగర్ నుంచి అడవిసోమన్‌పల్లి ఇరు జిల్లాల సరిహద్దులోని వంతెన వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెరిగినా చెట్లను తొలగించి శ్రమదానం నిర్వహించారు. రోడ్డు వెంట చెట్లు పెరుగడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని పలువురు వారి దృష్టికి తీసుకువెళ్లగా పొదలను తొలగించారు. ఈసందర్భంగా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# దరఖాస్తుదారులు అభ్యంతరాలను తెలపండి

-ఐటీడీఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త:

2023-24 విద్యా సంవత్సరమునకు గాను ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలతో స్విపింగ్, శానిటేషన్, వంట, క్యాటరింగ్ పోస్టులు(పొరుగు సేవల) ఖాళీల కొరకు స్వీకరించిన అభ్యర్ధుల దరఖాస్తులు మెరిట్ జాబితా నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారం గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. గత 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు అర్హులైన అభ్యర్ధుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, దానికి సంబంధించిన తాత్కాలిక మెరిట్ జాబితాను ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం వద్ద నోటీసు బోర్డులో ప్రదర్శితమై అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన అన్నారు. కావున దరఖాస్తు చేసిన అభ్యర్ధులు ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లయితే ఆయా తేదీలలో ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం వారి కార్యాలయం వద్ద కార్యాలయ పనివేళలలో మాత్రమే సమర్పించాలని, ఈ విషయాన్ని దరఖాస్తు చేసిన అభ్యర్ధులు గమనించగలరని, ఈ అశకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.



# టిఆర్‌పిఎస్ మండల కన్వీనర్‌గా ప్రభాకర్

మల్హర్‌రావు, జూన్ 23, ప్రభాతవార్త

తెలంగాణ పద్మశాలి సంఘం మల్హర్‌రావు మండల అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా ముడిత నేపెల్లి ప్రభాకర్‌ను నియమిస్తూ టిఆర్ పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ ఎల గొండ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శుక్ర వారం మండల అడహక్ కన్వీనర్‌గా నియిమిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కో-కన్వీనర్‌లు అనిల్ కుమార్, షేరు కుమార స్వామి, కందట్ల రాజు, మండల పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామంలో ఈ నెల 17వ తేదీన మతిస్థిమితం లేక కనపబడకుండా పోయిన గుండెబోయిన జగదీష్ అనే బాలుడి ఆచూకీని దుమ్ముగూడెం పోలీసులు కనుగొని బాలుడి తల్లి అవిలమ్మకు శుక్రవారం అప్పగించారు. మతిస్థిమితం లేక తప్పిపోయిన బాలుడు జగదీష్ విషయమై కుటుంబసభ్యులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ ఆదేశాల మేరకు పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి బాలుడి ఆచూకీ కోసం వెతకసాగారు. ఇదిలా ఉండగా శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో బాలుడి ఆచూకీని కనుగొని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. బాలుడు దొరికిన సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలపగా బాలుడిని తల్లి అవిలమ్మకు బాలుడిని అప్పగించారు. తప్పిపోయిన తమ కుమారుడిని అప్పగించిన పోలీసులకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.






# అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌పై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటుకు మంత్రిహామీ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజేషన్ కోసం వివిధ యూనివర్సిటీలలో జరుగు తున్న ఆందోళన నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి సబి తా ఇంద్రారెడ్డి ఇంటిముందు ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున యూని వర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులందరు కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబె ట్టుకోవాలని నినాదాలు చేయడంతో మంత్రి స్పందించి కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు, కమిటీ రెగ్యులరైజేషన్ ప్రక్రియపై సమావేశం నిర్వహించి సంబంధిత ఫైల్‌ను సీఎం దృష్టికి తీసుకపోతామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు స్టేట్ చైర్మన్ డా.ఎ. పరుశరాం, కేయూ జేఏసీ చైర్మన్ డా.పి.కర్ణాకర్‌రావు, డా.చిర్ర రాజు, డా.మాదాసి కనకయ్య, డా.ఆరూరి సూర్యం,డా.సాదు పాల్గొన్నారు.

# కాటారం ఇంచార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

కాటారం, జూన్ 23, ప్రభాతవార్త



కాటారం ఇంచార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలను ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు నియామకపు ఉత్తర్వులను కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ తోట జనార్దన్, వార్డు మెంబర్‌ల సంఘం అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# పోషకాహారలోపాన్ని అధిగమిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం

భద్రాచలం, ప్రభాతవార్త :

కొండరెడ్లు, ఇతర ఆదివాసీ తరగతుల ప్రజలలో పోహకాహారలోపాన్ని అధిగమించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జాతీయ పోషకాహార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డా.జే.శ్రీనివాసరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ డా.తమిళసై సౌందరాజన్ ఆదేశాలనుసారం కొండారెడ్లలో ఉన్న పోషకాహారం లోపం వాటిని అధిగమించే అంశాలపై అధ్యయనం చేయడానికి పలువురు సభ్యులతో కూడిన బృందం గోగులపూడి గ్రామం, అశ్వారావుపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గవర్నర్ తమిళసై కొండరెడ్లు, గిరిజనుల గల రెండు గ్రామాలను దత్తత తీసుకుని వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించడంలో భాగంగా ప్రధానంగా వారు ఆరోగ్యంపై దృష్టి సారించారు. మిగతా జనాభాతో పోల్చుకుంటే కొండరెడ్డి గిరిజనులతో పోషకాహార లోపం ఎక్కువగా ఉందని అన్నారు. ఈ సమస్యలు అధిగమించడం కోసం నాగర్ కర్నూల్ భద్రాద్రికొత్తగూడెం, అదిలాబాద్ జిల్లాలో ఆరు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఆయా జిల్లాలో రక్త హీనత శాతం



అధికంగా ఉందని, అన్నారు. ముఖ్యంగా గిరిజనులలో సహజంగా దొరికే అటవీ ఫలాలను తింటూ ఉంటారని, వాటిలో అధిక పోషకాలు ఉంటాయని, గిరిజనులు ఎక్కువగా వాడే ఇప్ప పువ్వులో అనేక రకాల పోషకాలు ఉంటాయని, ఇది ఎంతో వారికి ఉపయోగపడుతుందని వారు అన్నారు. అందుకోసం ఇప్ప పువ్వుతో కూడిన పోషకాలు లభించే లడ్డూలను తయారు చేసి వారికి అందిస్తున్నామని, ఇప్పపువ్వులో ప్రోటీన్, క్యాల్షియం, ఐరన్, విటమిన్లు అధికంగా ఉంటాయని, దీని ద్వారా ఇంతవరకు పోషకాహార లోపాన్ని అధిగమనించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డిప్యూటీ డైరెక్టర్, ఫుడ్ కెమిస్ట్రీ డివిజన్ డా.జే.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు జీ.రాజారెడ్డి, వై.సూర్యనారాయణ, డా.భానుప్రసాద్, బ్లడ్ బ్యాంకు ఇంచార్జ్ కే.రవికుమార్, గుమ్మడివల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.టీ.మధురిక, వారి సిబ్బంది గోగులపుడి సర్పంచ్ కే.భూలక్ష్మీ, వార్డుమెంబర్ జీ.మంగిరెడ్డి, బాబురెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండు వగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషే కం నిర్వ హించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక వైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఒలంపిక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 37 ఎడిషన్ ఒలంపిక్ డే రన్ కార్యక్రమంలో చీఫ్‌విప్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో స్టేడియంలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జెఎస్ఎస్ స్టేడియంను ఒక స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఒలంపిక్ డే రన్‌లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందిస్తున్నామని అన్నారు. క్రీడాకారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ క్రీడలను క్రీడాకాఉలను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తున్నారన్నారు.



కార్యక్రమనంతరం నేడు అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.






## కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభాతవార్త- హన్మకొండ:

ఎలక్ట్రానిక్ ఎంప్లాయిస్ నల్ల అవినాష్‌కి లేబర్ డిపార్టుమెంట్ ద్వారా వచ్చిన మ్యారేజ్ బెనిఫిట్‌ను చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన, నిర్మాణ సంక్షేమ మండలి ద్వారా అనేకమందికి లబ్ధి చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలోని దాదాపు 20వేల మందికి లేబర్ కార్డులు అందజేత, 9వేల మందికి ప్పటికే లబ్ధి, కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసిఆర్ విశేష కృషి, భవన నిర్మాణ, దాని అనుబంధ 54 రకాల కార్మికులకు సభ్యత్వ నమోదుకు అవకాశం, కార్మికులు తప్పక భవన నిర్మాణ సంక్షేమ మండలి సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పుల్ల శ్రీనివాస్, ప్రవీణ్, లేబర్ డిపార్ట్మెంట్ ఇంచార్జి కేశోజు ప్రణయ్, సాయిని రవి, తదితరులు పాల్గొన్నారు.




## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శుక్రవారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ జరుపుల చందులాల్, కో కన్వీనర్ మధుశ్రీ, డాక్టర్ మధుకర్‌రావు, డా.గడ్డం కృష్ణ, బి.అనిల్‌కుమార్, డా.విజయకుమార్, డా.వీణ, డా.రఘువర్ధన్‌రెడ్డి, డా.చంద్రశేఖర్, డా.కల్పన, డా.చీకటి శ్రీనివాస్, డా.సతీష్‌కుమార్, రమేష్, సంతోష్, శిరీష, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 11మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :**

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 11మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో వివేకానంద డిగ్రీ కళాశాల ఇచ్చోడలో నలుగురు, ఆచార్యడిగ్రీ కళాశాల నర్సంపేటలో ఇద్దరు, సరస్వతి డిగ్రీ కళాశాల బైంసాలో ఇద్దరు, భవిత డిగ్రీ కళాశాల బెల్లంపల్లిలో ఒకరు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల భద్రాచలంలో ఒకరు, వాగ్దేవి డిగ్రీ కళాశాల మంచిర్యాలలో ఒకరు డిబారు అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# వరంగల్ నగర జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కీలక అడుగు

ప్రభాతవార్త- హన్మకొండ:

ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న వరంగల్ నగర జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన ప్రక్రియ ఒక అడుగు ముందేసింది. విభేదాల కారణంగా ఇళ్ల స్థలాలు కేటాయింపులో జాప్యం జరుగుతోందనే అభిప్రాయానికి తెరపడింది. హనుమకొండ హరిత హోటల్ వేధికగా శుక్రవారం మూడు యూనియన్ల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు సమావేశమై ఏకగ్రీవంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 17న రాష్ట్ర మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనలో వరంగల్ నగర జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై సానుకూలంగా స్పందించిన విషయం విధితమే. సీనియర్ జర్నలిస్టులతో చర్చించిన మీదట ప్రస్తుతం ఉన్న కాకతీయ జర్నలిస్టులతో చర్చించిన మీదట ప్రస్తుతం ఉన్న కాకతీయ, ఏకశీల హౌసింగ్, సొసైటిలకు హెడ్ ఆన్ అకౌంట్ నెంబర్లను కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే వరంగల్ నగరంలోని ఏ సొసైటిలో సభ్యత్వం లేని జర్నలిస్టులు ఎంత మంది ఉన్నారో తేల్చి, వారి తాజా జాబితాను తయారు చేసి బాధ్యతను మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణకు అప్పగించారు. ఈ



క్రమంలో అల్లం నారాయణ సూచనల మేరకు శుక్రవారం హరిత హోటల్ బిఆర్‌లేనిన్ నేతృత్వంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 టీయూడబ్ల్యూజే(ఐజేయు) టీడబ్ల్యూజెఎఫ్ యూనియన్ల బాధ్యులు, కాకతీయ ఏకశీల హౌసింగ్ సొసైటీల బాద్యులు,పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు సహృద్భావ వాతావరణంలో చర్చించి మీదట సొసైటీల్లో ఉన్న జర్నలిస్టులతో పాటు, సొసైటిల్లో లేని జర్నలిస్టులకు సత్వరమే ఇళ్ల స్థలాల కేటాంపు జరిగేలా ఉమ్మడి కార్యచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు.

## బాల వికాస ఆధ్వర్యంలో వితంతు దినోత్సవ వేడుకలు



**రాయపర్తి, జూన్ 23, ప్రభాతవార్త**

మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో శుక్రవారం బాల వికాస్ ఆధ్వర్యంలో ప్రపంచ వితంతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో మహిళలతో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 23వ తేదీన వితంతువులు ఎదుర్కొంటున్న పేదరికం,అన్యాయాన్ని పరిష్కరించడానికి ఐక్య రాజ్య సమితి ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన రోజు అని అన్నారు.ప్రపంచంలోనే భారత్ దేశంలో అత్యధికంగా వితంతువులు ఉన్నారని అన్నారు.వితంతువుల పట్ల ఎవరు అసభ్యంగా ప్రవర్తించరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల వికాస కో ఆర్డినేటర్ మహేష్, రైతు సంఘం అధ్యక్షులు కృష్ణా రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి




**రాయపర్తి, జూన్ 23, ప్రభాతవార్త**

గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్, అనిమల్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ కమలేష్‌దాస్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని జయరాంతండా గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లడుతూ బక్రీడ్ పండుగ సందర్భంగా చట్టవిరుద్దంగా గోవధ జగరకుండా సంబంధిత శాఖను ఆదేశించి గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బక్రీద్ పండుగకు కనీసం 30 రోజుల ముందుగానే ఈ ఆదేశాలు జారీ చేయాలన్నారు. మన రాష్ట్రంలో సింహాలు చంపితే నాన్ బేలబుల్ కేసు ఉంటుందని ఆవులను చంపితే ఎలాంటి కేసులు ఉండకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. అక్రమ వధకు పాల్పడుతున్న కసాయి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక పోలీసులు బృందాలు, టాస్కర్స్‌ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో శవశక్తి గోశ్శాల ప్రెసిడెంట్ లావుడియా మాంజా, లకావత్ భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త- హన్మకొండ:



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి రాష్ట్ర జేఏసీ నాయకులు అశోక హోటల్‌లో నిర్వహించిన సమా వేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రెడ్డి రాష్ట్ర జేఏసీ నాయకులు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినయ్‌భాస్కర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ విషయానికి చీఫ్‌విప్ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి కేటిఆర్ దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకొని వెళ్లానని అన్నారు.

# రైతు కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త**

రైతు కుటుంబాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రమాదవశాత్తు మరణించిన 26 మంది రైతు కుటుంబాలకు రూ.కోటి 30 లక్షల విలువైన రైతుభీమా చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన రైతుభీమా పథకం వలన యావత్తు తెలంగాణ రైతులు భరోసాగా బ్రతుకుతున్నారని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఆకాల మరణం పొందితే వారిపై ఆధారపడ్డ కుటుంబం రోడ్డున పడుతుందని అన్నారు. రైతు ఏదైన కారణం చేత అది సహజమైన ప్రమాదవశాత్తు అయిన మరణిస్తే రైతు కుటుంబం దిక్కులేనిది కావొద్దు అని తెలంగాణ ప్రభుత్వ ఖజానా నుండి ప్రీమియం చెల్లించి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో అగ్రిమెంట్ చేసుకొని మరణించిన రైతు కుటుంబానికి రూ.5 లక్షల భీమాను మరణించిన మూడు నెలల్లోపే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు కుటుంబానికి ఉవ్వడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక గుంట భూమి ఉన్న రైతు నుండి చాలా ఎకరాలు ఉన్న రైతు వరకు ఉచిత రైతు భీమా కింద 5 లక్షల రూపాయలను ఏదైనా ప్రమాదం చేత చనిపోతే వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అందించే ప్రతీ పథకం పేదరికాన్ని నిర్మూలించేందుకు రూపుదిద్దుకున్నదని గుర్తు చేస్తూ వారి సంక్షేమం కొరకు ప్రతి ఒక్కరం పాటుపడాలని అన్నారు. పేదల కళ్ళలో ఆనందమే మన సేవా లక్ష్యంగా భావించాలి. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు కట్టుబడి ఉన్నాము అని అన్నారు. అన్నిరంగాల్లో పురోగతి సాధించే దిశగా ముందుకు పోతున్నామని అన్నారు. గతంతో పోల్చితే ప్రస్తుతం కనిపించే అభివృద్ధే మా నిబద్ధతకు కొలమానం అన్నారు. 50 ఏండ్లుగా కుంటుపడిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. అదే మా ఆలోచన తపన అన్నారు. ఇప్పటివరకు రూ.98 కోట్ల 65 లక్షలతో నర్సంపేట నియోజకవర్గంలోని అకాల మరణం పొందిన 1973 మంది రైతుల కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియశారు. అదే విధంగా ప్రమాదవశాత్తు మరణించిన రైతుల పిల్లల చదువుల కోసం కేసీఆర్ ఆశీర్వదంతో మన నియోజకవర్గంలో 9 గురుకుల పాఠశాలలు అందుబాటులో ఉన్నాయి. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంత పెద్ద పథకం ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగుతున్నందుకు, అందుకు కృషి చేస్తున్న నియోజకవర్గ వ్యవసాయ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడీసీఎంఎస్ చైర్మన్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఆర్ఎస్ఎస్ డైరెక్టర్లు, రైతుబంధు కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వ్యవసాయ శాఖ అధికారి, ఏఓలు, ఏఈఓలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలంగాణ వనరులను ఆంధ్రోల్లకు దోచిపెడుతున్న కేసిఆర్

**- మాజీ ఎమ్మెల్యే రేవూరి**



**నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో తెలంగాణలో ఉన్న వనరులన్నింటిని ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెడుతూ భారీ అవినీతికి పాల్పడుతూ లక్షల కోట్లు అవినీతికి పాల్పడుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఏం ఒరగబెట్టాడని దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసుకున్న 1500 మంది అమరుల ఆత్మ గోషిస్తుందన్నారు. రాష్ట్రంలో స్వయం పాలనలకు విరుద్ధంగా కుటుంబ పాలన కొన సాగుతుందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం పేరుతో మహారాష్ట్రకు దోచిపెడుతున్నారని కాళేశ్వరం, సుందిళ్లవాగు ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో రూపాయలు ఐదు లక్షల కోట్ల అప్పు చేసి సాగునీటి పేరుతో రాష్ట్ర వనరులను కాంట్రాక్టరైన మెగా కంపెనికి దోచిపెడుతున్నారన్నారు. మిషన్‌భగీరథ పేరుతో ఆంధ్ర కాంట్రాక్టర్లను బాగుపరుస్తూ కేసిఆర్ సొమ్ము చేసుకున్నారన్నారు. టిఆర్ఎస్ అసమర్ధ పాలన వల్ల టిఎస్‌పిఎస్సీలో జరిగిన పేపర్ లీకు కారణంగా రాష్ట్రంలో 34 లక్షల మంది నిరుద్యోగుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యాయన్నారు. టిఎస్‌పీఎస్సీలో తమకు సంబందించిన వ్యక్తులను రిక్రూట్ చేసుకోవడం వల్ల ఈ పరిణామం ఏర్పడిందన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మంత్రులకు మెడికల్ కాలేజిల్లోనే సీట్లు అమ్ముకోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి హరీష్‌రావులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మెడికల్ కాలేజిలను రద్దు చేసి సమగ్రమైన విచారణ జరిపి పాలకులను జైలుకు పంపాలన్నారు. రాష్ట్రంలో అన్ని విభాగాల్లో దోపిడి జరుగుతుందన్నారు. ఇక నర్సంపేటలో చూస్తే రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రియల్ దందా పేరుతో బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ, అసైన్డ్ భూములను దర్జాగా కబ్జా చేస్తూ కోట్ల గడిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తనను ఎమ్మెల్యేను గెలిపిస్తే జూరాల నుంచి పాఖాలకు నీరు రప్పిస్తానని చెప్పి నేడు గోదావరి కృష్ణ బేసిన్‌ల ద్వారా టీడబ్ల్యూసీ అనుమతులు లేకుండానే ప్రాజెక్టులు కట్టవద్దని చెప్పినప్పటికి దొడ్డిదారిన పాఖాలకు నీళ్ల రప్పించి రైతులు కాళ్లు కడిగాడని గొప్పలు చెప్పుకుంటున్నాడన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా వరంగల్‌కు నర్సంపేటను జిల్లా కేంద్రంగా చేస్తానని చెప్పి నర్సంపేట నుంచి వరంగల్ వరకు ఇండ్రస్టీయల్ కారిడార్ నిర్మిస్తానని చెప్పి విస్మరించాడన్నారు. ఎమ్మెల్యే పెద్ది కనుసన్నల్లోనే నర్సంపేటలో అవినీతి జరుగుతుందని ఇది ప్రజలు గమణించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే గతంలో లాగానే ఒక ప్రత్యేమైన విజయవంతో నర్సంపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహారాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి రమేష్, మనీష్, సందీప్, పృద్వీరాజ్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసిలో పూర్తి స్థాయి జేఏసీ ఏర్పాటు కాకుండా రాజిరెడ్డి కుట్ర పన్నుతున్నాడు

**నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త**

ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఒక పక్క 8 మెజార్టీ యూనియన్ల నాయకులు పూర్తి స్థాయి జెఏసీ ఏర్పాటు కోసం కృషి చేస్తుంటే ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాజిరెడ్డి మాత్రం దానికి అడ్డుపడుతున్నాడని ఈయూ ఉపాధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ శుక్రవారం ఆరోపించారు. ఆర్టీసి కార్మికుల సంక్షేమం కొరకు కాకుండా రాజిరెడ్డి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందున తాను ఎంప్లాయిస్ యూనియన్‌కు రాజీనామా చేస్తున్నట్లు కంబాల శ్రీను ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ రాష్ట్రంలోనున్న విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి 27 యూనియన్లతో జెఏసీ ఏర్పాటు చేసుకొని వారి సమస్యలు పరిష్కరించుకున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కావున ఆర్టీసిలో ఉన్నటువంటి మొత్తం యూనియన్లు కలిసి జేఏసీ ఏర్పాటు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పది యూనియన్లతో జెఏసీ ఏర్పాటు చేసినప్పుడు రాజిరెడ్డి చైర్మన్ ఉండి టీఎంయును జేఏసీలోకి ఎందుకు ఆహ్వానించినట్లు అన్ని ప్రశ్నించారు. అదే టీఎంయు యూనియన్ జేఏసీ కోసం ఇప్పుడు ముందుక వచ్చినప్పుడు రాజిరెడ్డి ఎందుకు ముందుకు రావట్లేదని శ్రీను ప్రశ్నించారు. ఆర్టీసిలో మొత్తం 11 యూనియన్లు అంటే కేవలం రెండు యూనియన్లను కలుపుకొని జేఏసీ చైర్మన్‌గా కొనసాగడం ఎలా చెల్లుబాటు అవుతుందని శ్రీను రాజిరెడ్డిని సూటిగా ప్రశ్నించారు. కావున ప్రతి ఒక్క ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీలు, అధ్యక్షులు ఎంప్లాయిస్ యూనియన్‌కు రాజీనామా చేస్తేనే రాజిరెడ్డికి తెలిసి వస్తుందని శ్రీను పత్రికా ముఖంగా తెలిపారు. పూర్తి స్థాయిలో జేఏసీ ఏర్పాటు అయ్యేంత వరకు ఏ యూనియన్‌లో చేరబోనని ఆయన అన్నారు.




# ఎమ్మెల్యే చేతుల మీదుగా దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ అందజేత



**నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త**

ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో వెన్నెముఖ వ్యాధితో బాధ పడుతూ నడవలేని స్థితిలో ఉన్న వారికి నర్సంపేట క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామం నుండి రాజయ్య, నెక్కొండ మండలం నాగారం గ్రామం నుండి నీరెల్లి రాములు, నర్సంపేట పట్టణానికి చెందిన ఎం.కుమార్, నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన కందకట్ల నవీన్‌లకు శుక్రవారం పంపిణీ చేశారు. ట్రై సైకిల్స్ ఇంకా ఎక్కువ స్థాయిలో డిమాండ్ ఉన్నందున వచ్చిన దరఖాస్తుల మేరకు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ విద్య, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, నల్లా భారతి, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, గోనె యువరాజు, సూపర్ వైజర్స్ శ్రీదేవి, ఝాన్సీ, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

# జోరువానలో దొంతి పాదయాత్ర

**దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం**

**- మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి**

**నెక్కొండ, జూన్ 23, ప్రభాతవార్త**



ఓ వైపు జోరు వానలో సైతం లెక్క చేయకుండా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి జోడో యాత్రలో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. బావిభారత ప్రధాని రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తిదాయకుంగా శుక్రవారం నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న చేయి చేయి కలుపుదాం దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకుందం అనే నినాదంతో కొనసాగుతున్న హాత్‌సే హాత్ జోడో యాత్ర నేడు నెక్కొండ మండలంలోని దీక్షకుంట్ల, సీతారాంపురం, హరిచంద్రుతండా, ముదిగొండ గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం వృదా చేస్తున్నారని ఉండడానిక ఇల్లు లేక తర్పాలు వేసుకొని ముఖ్యమంత్రి కేసిఆర్ డబుల్‌బెడ్‌రూం ఇస్తాడు అని వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్న ప్రజలకు దశాబ్ధి కాలములో నిరాశే మిగిలిందని అసెంబ్లీ సాక్షిగా కేసిఆర్ పోడు హూాములకు పట్టాలు ఇస్తా అవసరం అయితే కుర్చీ వేసుకొని మీ సమస్య పరిష్కారం చేస్తా అని చెప్పడం కూడా దశాబ్ధ కాలం అవుతుంది కానీ పోడు భూముల సమస్యల పరిష్కారం కాలేదు. విద్య అమలు చేస్తా ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి చెప్పడం కాలం అవుతుంది కానీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కానంరగెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుద్య తిరుమల్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్ తదితరులు పాల్గొన్నారు.




### ఆశలన్నీ జ్యోతక్క పైనే

# జగదీశన్న మృతిని జీర్ణించుకోని కార్యకర్తలు

## జడ్పీ చైర్మన్‌గా బాధ్యలు స్వీకరించిన నాగజ్యోతి

**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :**
మానవతా మూర్తి జనహృదయ నేత ములుగు జడ్పీ చైర్మన్ జగదీశన్న మృతిని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎక్కడ చూసినా, ఎవరినోటా విన్నా ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ బాధాతప్త హృదయంతో ఉంటున్నారు. ఆయన మృతితో జడ్పీ వైస్ చైర్మన్‌గా ఉన్న బడే నాగజ్యోతి ములుగు జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో అందరి ఆశలన్నీ ఆమె పైనే పెట్టుకున్నారు. ఇన్ని రోజులు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా, ములుగు జడ్పీ చైర్మన్‌గా ఎవరిని నొప్పించకుండా అందరితో కలివిడిగా ఉంటూ అందరి అభిమానం చూరగొన్న కుసుమ జగదీశ్వర్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటుగా ఆ పార్టీ అధిష్టానంతో పాటు పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ములుగు



జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే నాగజ్యోతిని మావోయిస్టు పార్టీ అగ్రనేత బడే నాగేశ్వర్ రావు కూతురు. ఉన్నత చదువులు చదివిన ఆమె తాడ్వాయి మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీగా అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆదివాసీ బిడ్డగా ఆమెకు జడ్పీ వైస్ చైర్మన్ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించింది. జడ్పీటీసీగా గెలుపొందినప్పటి నుండి తాడ్వాయి మండల ప్రజలతోనే కాకుండా జిల్లాలోని బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ ఎవరికి ఏ సమస్య వచ్చిన పరిష్కరించే దిశలో కృషి చేసేది. ప్రధానంగా ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యను ప్రభుత ్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేసింది. అయితే జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశన్న అకాల మృతితో వైస్ చైర్మన్‌గా ఉన్న బడే నాగజ్యోతికి జడ్పీ చైర్ పర్సన్ పదవీ బాధ్యతలు అప్పగించారు. ఇక ఇప్పటి నుండి ఆమెకు జిల్లాలో కీలక పదవిని అప్పగించడంతో బాధ్యతలు పెరిగాయి. అయితే జిల్లాలోని బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తమకు పెద్ద దిక్కుగా నాగజ్యోతక్క ఉండటం సంతోమని అంటున్నారు. అందరితో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు నెరపే ఆమె పై అందరు ఆశలు పెంచుకుంటున్నారు. తమకు ఎలాంటి సమస్య వచ్చినా నాగజ్యోతి ఉందనే భరోసాలో కార్యకర్తలున్నారు.

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మానేశ్వర్ రావు

**తాడ్వాయి, జూన్ 23, ప్రభాతవార్త :**
పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర రావు మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తల్లులకు పసుపు కుంకుమలు సమర్పించి కొబ్బరికాయ కొట్టి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కాకా లింగయ్యను పాడిగపూర్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తాడ్వాయి మండలంలోని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లయ్యను, మేడారం సర్పంచ్ చిడం బాబురావును, కాల్వపల్లి సర్పంచ్ సంపత్ రెడ్డిని, బీరెల్లి బిఆర్ఎస్ ఎంపీటీసీ ఇర్సవడ్ల నారాయణను, సీనియర్ నాయకులు వంగరి సదానందం, బాబుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల టిఆర్ఎస్ సర్పంచ్‌లను, సీనియర్ నాయకులను కలవటం జరిగింది. అలాగే మంగపేట మండలంలోని సీనియర్ నాయకులు మండల రామకృష్ణను, హన్మంత రావును, లాడే కృష్ణను, కొత్తపల్లి రాజులను కలిశారు. ఈ సందర్భంగా పాయం మానేశ్వర్ రావు వారితో మాట్లాడుతూ తాను 2014 నుండి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నానని, తనకు మీరంతా పూర్తి మద్ధతు ఇవ్వాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తాను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో శ్రమించానని బిఆర్ఎస్ పార్టీ తరఫున తాను టికెట్ ఆశిస్తున్నానని మానేశ్వర్ రావు తెలిపారు.



## సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

**ఏటూర్ నాగారం, జూన్ 23, ప్రభాతవార్త:**
తెలంగాణ కార్మికశాఖ సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుకులందరూ ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. 50 రకాల ఉచిత ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందున వ్యాధులను సకాలంలో గుర్తించడం వల్ల చికిత్స సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ కో ఆర్డినేటదీప్, క్యాంపు కో ఆర్డినేటర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి అశోక్, బిల్లు కలెక్టర్ సర్వ వెంకయ్య, రవీంధర్, లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు రంజిత్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ములుగు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం లాంఛనంగా ప్రారంభం

**ములుగు టౌన్ ప్రభాతవార్త:**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల అనుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో లీగల్ ఎయిట్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను తెలంగాణ హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.నవీన్‌రావు, ములుగు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, ఎన్.తుకారం జి, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, పీవీపీ లలిత శివజ్యోతి, ములుగు లీగల్ ఎయిడ్ డిఫెన్న్స కౌన్సిల్ అధికార సంస్థ, పీవీపీ లలిత శివ జ్యోతి ములుగు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి.మాధవి సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వైవి గణేష్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ములుగు, డి.రామామోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ములుగు, కుమారి జె.సౌఖ్య అదనపు జూనియర్ సివిల్ జడ్జి ములుగు, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్, న్యాయవాదులు వై.నర్సిరెడ్డి, ఎమ్.వినయ్‌కుమార్, బి.చంద్రయ్య, ఆర్.బిక్షపతి, కే.సునీల్‌కుమార్, బానోతు స్వామిదాస్, కొండి రవీందర్, విజయ్, బి.ప్రతాప్, రవి ప్రసాద్ రెడ్డి, సిహెచ్.రాజేందర్, ఓ.రాజేందర్, డి.రామ్‌సింగ్, ఆర్.రాజ్‌కుమార్, మేకల మానస, నవత, రజిత, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.రవీందర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :**
బిజెపి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హిందు మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూ రాజకీయ పార్టీని స్థాపించిన మొదటి వ్యక్తని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోరిక ఉత్తమ్ కుమార్, ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జవహర్ లాల్, ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, నాయకులు రవీంద్రచారి, దొంతిరెడ్డి వాసుదేవారెడ్డి, రవిరెడ్డి, రాకేష్ రెడ్డి, కొత్త సురేందర్, కవిరాజ్, తిరుపతి, రమేష్, సురేస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ డే రన్ ప్రారంభించిన డీఎస్పీ



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద డీఎస్పీ రవీందర్ జెండా ఊపి ఒలంపిక్ డే పరుగును ప్రారంభించారు. ఈ పరుగు బస్టాండ్ మీదుగా ఏరియా ఆసుపత్రి నుండి ప్రభుత్వ పాఠశాల మైదానం చేరి ముగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కన్వీనర్ పగడాల వెంకటేశ్వర్ రెడ్డి, డివైఎస్ఓ పి.వి.ఆర్ చారి, పీఈటి అసోసియేషన్ అధ్యక్షుడు మల్లయ్య, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి మదన్ మోహన్, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలకు ప్రాముఖ్యత

### -ఎంపీపీ సూడీ శ్రీనివాసరెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాముఖ్యతను ఇస్తోందని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో దారుల రమాదేవికి రూ.1లక్ష ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గ్రామకమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పృధ్వీ రాజ్ ఉట్ల, మండల మీడియా కో ఆర్డినేటర్, ఎంపీటీసీ లౌడియా రామచందర్, ఎంపీపీ వెలిశాల స్వరూప, మండల ఉపాధ్యక్షులు బి.రాజన్న, రామకృష్ణ, సీనియర్ నాయకులు తొలి మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగమౌతున్న అప్పలోని కుంట చెరువు

## యదేచ్ఛగా కుంటలో మట్టి తోడుతున్న దండగులు
## చోధ్యం చూస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు
## అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే మట్టి తవ్వకాలు



**మామునూర్ జూన్23 ప్రభాతవార్త:** బొల్లికుంట గ్రామానికి చెందిన అధికారపార్టీ మాజీ కార్పోరేటర్ భర్త ఊరిలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణం పేరుతో అప్పలోని కంట చెరువును ఇష్టారీతిగా మట్టిని మొరాన్ని తోడకుని జేబులు నింపుకుంటున్నా సండందిత రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు తెలియదు అనడం ఆశ్యర్యానికి గురిచేస్తుంది. ఇంత జరుగుతున్న గ్రామానికి చెందిన అధికారులు ఉన్నత అధకారులకు సమాచారం ఇవ్వక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కూడా కొందరు అక్రమంగా మట్టిని తోడుకుని విక్రయించగా, మరికొందరు చెరువు హద్దులు చెరిపేసి పంట పొలాలుగా మార్చి యదేచ్ఛగా కబ్జాకు పాల్పడినా అడిగే నాథుడు లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అప్పుడు ఎవరు ఏం చేశారని అనే ధీమాతో ఇప్పుడూ రాత్రి పగలు లేకుండా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరపిసునతన్నారు. పరిసర ప్రాంతాల రైతులు ఇలా చెరువు అన్నాక్రాంతం అయితే పండించే పంటలకు వర్షపు నీరు ఎలా నిల్వ ఉంటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనాదికార పనులకు ఉపయోగించిన జెసిబి టిఎస్24 3864 ను తక్షనమే సీజ్ చేయాలని, చెరువును ఆగం చేస్తున్న నిందుతులపై సంభందిత అదికారులు కఠిన చరయలు తీసుకోవాలని గ్రామస్థులు రైతులు కోరుతున్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలు మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో విత్తన మరియు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలైన విత్తనాలు ఇవ్వాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకు అడిగినా అడగకున్నా విధిగా రశీదు ఇవ్వాలని ఆయన సూచించారు. రైతులు అడిగిన విత్తనాలు మాత్రమే ఇవ్వాలని, రైతులకు ఇష్టంలేని విత్తనాలను బలవంతంగా ఇవ్వకూడదని ఆయన తెలిపారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, రశీదు అడిగి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ములుగు మండల వ్యవసాయాధికారి సంతోష్ పాల్గొన్నారు.

# యద్దేశ్చగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా ఏజెన్సీ గ్రామంలో అక్రమ రేషన్ బియ్యం దొడ్డిదారిన వ్యాపారుల చేతిలోకి వెళ్ళిపోతుంది. కొంతమంది వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి అక్కడక్కడ ఏజెన్సీ గ్రామాలలో తమ ఏజెంట్లను పెట్టుకుని రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారు. తమని అడిగేవారు లేరన్న చందంగా యద్దేశ్చగా రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ నగదు పోగు చేసుకుంటున్నారు. నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం దొడ్డిదారిన రైస్ మిల్లులకు వ్యాపారుల చేతిల్లోకి వెళ్లిపోతున్నాయి. వాస్తవానికి కొన్ని రేషన్ బియ్యం బస్తాలలో సన్న బియ్యం వచ్చినప్పటికి .. ఏటూరునాగారం మండలంలోని ఆయా గ్రామాలలో డీలర్‌లు మాత్రం ఆ బియ్యాన్ని పేదలకు రేషన్ సరుకుల కింద ఇవ్వకుండా అక్రమంగా అమ్ముకుంటున్నారని తెలుస్తుంది. రేషన్ బియ్యం కోసం వచ్చే వారి దగ్గర వేలిముద్రలు తీసుకుని కిలోకు రూ.4 నుండ రూ.6 వరకు ఇచ్చి బయట మాత్రం డీలర్ కిలోకు రూ.40 నుండి రూ.50 వరకు అమ్ముకుంటున్నారు. ఇలా క్వింటాకు సుమారు రూ.4వేల నుండి రూ.5వేల వరకు వసూళ్ళు చేస్తున్నారు. అర్ధరాత్రి సమంలో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని ట్రాలీలలో ఆటోలలో తరలిస్తున్నట్లు సమాచారం. ఇదంతా జరుగుతుండడంతో గతంలోనే కేసులు కూడా నమోదు అయ్యాయి. అయినా తీరు మారక మరోసారి అక్రమ దందాకు తెరలేపారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి సదరు డీలర్‌లను తొలగించాలని కోరుతున్నారు. ఏటూరునాగారం మండలం కేంద్రంలోని వై.జంక్షన్ వద్ద శుక్రవారం వెంకటాపురం వైపు వెళ్తున్న ఆటో నెంబర్ టీఎస్ 25టీ 1228లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పోలీసు అధికారులు రెవెన్యూ అధికారుల సమక్షంలో పట్టుకున్నారు. ఆటోను పోలీసు స్టేషన్‌కు తరలించారు.



పట్టుకున్న రేషన్ బియ్యంను కాంట వేసి అట్టి బియ్యంను రేషన్ గోదాంకు అప్పగించినట్లు సదరు ఆటోను సీజ్ చేసినట్లు సమాచారం తెలుస్తుంది.

# ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలు లేక విలవిల



**కురవి, జూన్23, ప్రభాతవార్త** మండలంలోని మొద్దులగూడెం ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మొద్దులగూడెం పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత నీళ్ల లేక విద్యార్థులు బయట దుకాణంలో నీళ్ల కొనుక్కోవాల్సిన దుస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దశాబ్ధి ఉత్సవాలమీద ఉన్న చిత్తశుద్ధి విద్యారంగంపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. పాఠశాలలో వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని లేనియెడల భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే పెద్ది



**దుగ్గొండి, జూన్ 23, ప్రభాతవార్త** పార్టీ కోసం పనిచేసినా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కనిష్క ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం బిఆర్ఎస్ సమావేశం జరిగింది. మహ్మదాపురం మద్రిపల్లి, నాచినపల్లి, మైసంపల్లి, దేశాయిపల్లి, రేబల్లె గ్రామాల నుండి వంగేటి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో నాగేందర్ గోవిందు రవీందర్ రూపిక శ్రీనివాస్, తొగరు వెంకటేశర్లుతో పాటు పలువురు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నారన్నారు. రైతులు రెండు పంటల కోసం గోదావరి జలాలను అందిస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కేసిఆర్ చేస్తున్నాడన్నారు. గత పాలకులకంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గ ప్రజల 70 ఏండ్ల సాగునీటి కళనను నిజం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, రేవూరి సురేందర్‌రెడ్డి, గుండెకారి రంగారావు, శంకేషి కమలాకర్, మేర్గు రాంబాబు, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నీలం పైడయ్య, జక్క అశోక్, సుకినె రాజేశ్వరరావు, తోటకూరి రాజు, శ్రీనివాస్‌గుప్తా, పిండికుమారస్వామి, మోర్తాల రాజు, బండి జగన్నాథం, మొగ్గం మహేందర్, ఇట్టబోయిన స్వామి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, బీరం ప్రభాకర్‌రెడ్డి, తోటకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ఘాతంతో రెండు ఆవులు మృతి

**మరిపెడ, జూలై23, ప్రభాతవార్త** విద్యుత్‌ఘాతంతో రెండు ఆవులు మృతిచెందిన సంఘటన మండలంలోని ఎల్లంపేట శివారు సోమ్లతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన భూక్య పాప, అజ్మీర సురేష్‌లకు చెందిన రెండు ఆవులు మేత కొరకు తండా సమీపంలోని బీడులోకి వెళ్లాయి. ఆవులు మేత మేస్తున్న సమయంలో కిందికి వాలి ఉన్న విద్యుత్‌వైర్లు ఆవులకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు ఒక్కొదానికి రూ.75వేలు ఉంటుందని తెలిపారు. ఒకేసారి రెండు ఆవులు మృతిచెందడంతో బాధిత కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయాయి. వీరు పెదవారు కావడంతో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.



# గ్రామంలో లక్కపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి

**నెక్కొండ, జూన్ 23, ప్రభాతవార్త** నెక్కొండ మండల కేంద్రంలో ఉన్న చల్ల గోదాము నుండి వెలువడుతున్న లక్క పురుగులు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నందున వాటి నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని చల్లా శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. గ్రామంలోని అప్పల్‌రావుపేట రోడ్డులోని చల్లా గోదాములు సముదాయము నుండి లక్క పురుగులు వస్తూ గ్రామంలోని గృహాంలలో షాపుల యందు భోజన పదార్థాలపై వాలుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నందున ఇట్టి లక్క పురుగుల నివారణకు తగు చర్యలు తీసుకొని లక్క పురుగులను నివారించి గ్రామ ప్రజలకు సహకరించాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ యమున రంజిత్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గోదారం ఇంచార్జి రమేష్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. సమస్యను ఐదు



రోజుల్లో పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

# శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయండి

**- బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగరంలోని పలు ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయాలని బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో ప్రమాదాలను, ప్రాణ నష్టాన్ని నివారించడానికి శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో పట్టణ ప్రణాళిక సిబ్బంది ఇప్పటికే పలు శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించడం జరిగిందని, బల్దియా పరిధిలో పాతనగరంతో పాటు 42 విలీన గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న భవనాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాటి సమాచారాన్ని కార్పొరేషన్‌కు అదజేసి సహకరించాలని నివారణకు ఇప్పటికే అనుమతులు మంజూరు చేసిన బడా భవనాలు, అపార్ట్మెంట్ల నివారణ పనులను సెప్టెంబర్ 30 వరకు నిలిపివేయాలని నోటీసులు జారీ చేయడం జరిగిందని, సెల్లార్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు వర్షాల కారణంగా అందులోకి నీరు చేరి షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా సిటీ ప్లానర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.






## ఘనంగా గజ్జల రామ్‌కిషన్ జన్మదినం వేడుకలు



**వరంగల్ జూన్23 ప్రభాతవార్త:** వరంగల్ డాన్ బాస్కో అనాధాశ్రమంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ జన్మదినం సథర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ శివనగర్ లోని డాన్ బాస్కో అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీఎన్జీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా నా జన్మదినాన్ని అనాథ పిల్లల మధ్యల జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీఎన్జీనవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్టాడుతూ, రామ్ కిషన్ గత మూడు దశబ్దాల నుంచి ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూ పనిచేస్తున్నారని తెలపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదే వేణుగోపాల్, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు శ్యంసుందర్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధకారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమ నాయక్ ఉపాధ్యక్షులు రాజు, మురళి వంశీ కార్యదర్శులు దుర్గారావు రామకృష్ణ, నర్సింగ్ అసోసియేషన్ బాధ్యులు ప్రమీలావతి, భరత్ ఎంజీఎం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్ రవీందర్ శ్రీనివాస్ స్రవంతి పూర్ణచందర్ యాదగిరి ఆర్ అండ్ బి.భరత్ క్లాస్ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం నాయకులు బిక్షపతి, మల్లేశం మార్కెట్ ఉర్యోగులు మురళి శివకుమార్ గంగాధర్ వెంకన్న, జిల్లా నాయకులు శంకేసి రాజేష్, శంకర్, కార్రట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకుడు గజ్జల కుమార్ స్వామి, డాన్ బాస్కో ఆశ్రమ నిర్వాహకులు దివ్య రాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు ఆదర్శ ప్రాయం

**కాశ్మీర్‌ను దేశంలో కలిపిన ఘనత ఆయనకే దక్కుతుంది**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ జూన్23 ప్రభాతవార్త:** మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా వరంగల్ తూర్పు నియొజకవర్గం 21 డివజన్ లేబర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు బొడ్డు రాకేష్ ఆధ్వర్యంలో గడపగడపకు బిజిపి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ కేంద్రమంత్రి స్వతంత్ర సమరయోధులు బహుముఖ ప్రజ్ఞాశాలి శ్యాంప్రసాద్ ముఖరీర్జ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎక్ దేశ్ మేదో నిషన్, దో విధాన్, దో ప్రధాన్ నహి చెలేగా అని కాశ్మీర్ నుమన భారతదేశంలో కలపడం కోసం అఖండ భారత్ ద్యేయంగా ప్రాణాలను అర్పించిన భారత మాత ముద్దు బిడ్డ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. తొమ్మిది సంవత్సరాల మోడీ పరిపాలనలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి నాగరాజు, అనుముల ప్రమోద్, శ్రీకాంత్, గుడ్ల రమ, బొట్ల విజయ్, వీరస్వామి డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు సామాజిక భద్రతపై అవగాహన సదస్సు

**మామునూర్ జూన్23 ప్రభాతవార్త:** బొల్లికుంట వాగ్దేవి కళాశాల ఆడిటోరియంలో రామకృష్ణాపురం గ్రామ మహిళలకు పున్నెలు గ్రామంలో శుక్రవాంలో శుక్రవారం జి 20 కంప్యూటర్ సొసైటీ ఆప్ ఇండియా హైదరాబాద్ వాగ్దేవి కాలేజ్ ఆప్ ఇంజనీరింగ్ వారి ఆర్వర్యంలో సైబర్ సురక్ష ఇన్ రూరల్ ఇండియా పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా రిట్మైర్డ్ కింగ్ కమాండర్ శ్రీనివాస్, ఎల్ క్యాబ్ సొల్యేషన్ ఫౌండర్ రమ పట్నాయక్ మాట్లాడుతూ సెల్ ఫోన్స్, లాప్ టాప్స్ లో ఇంటర్నెట్ వాడకం ఎక్కువైందని ఆపరిమితంగా అజాగ్రత్తగా వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నా రని ముఖ్యంగా మహిళలు, విద్యార్థినీలు తమ వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సెల్ షోన్స్ లాటరీ, ఓ ఎల్ ఎక్స్ లో వాహనాలు అమ్ముతామని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సి న అవసంరం ఉందన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 155260 సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ డా.తిరుపతి రావు, హెడ్స్ డా.సత్యవతి, డా.తన్వీర్ జహన్, డా.అయేషా బాను, గ్రామ సర్పంచ్ దేవేందర్ గౌడ్, మహేశ్, పల్లవి, మహేశ్వరి, గ్రామ ఆశా వర్కర్స్, గ్రామ పంచామతీ సిబ్బంది చైర్ పర్సన్ రమణ కుమార్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మండల హస్తం గూటికి బిఆరెస్ కార్యకర్తలు



**హసన్‌పర్తి జూన్23 ప్రభాతవార్త:** హసన్‌పర్తి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం కారగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొత్త పల్లి గ్రామానికి చెందిన గుండా ప్రభాకర్ గుడిపాటి రాజిరెడ్డి రవి తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం కాయమని రాష్ట్రంలో కెసిఆర్ అరాచక పాలనతో విసిగిపోయిన కిందిస్థాయి నాయకత్వం కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొట్ట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తొలిదశ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తనిఖీ

**నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** తొలిదశ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తనిఖీ నిర్వహిస్తున్నట్లు వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం ఏనుముల మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్ట్రాంగ్ రూములలో కావాల్సి న సౌకర్యాలు ఉండేలా చూడాలని బల్దియా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవత్స, ఎస్ఈ ప్రవీణ్, చంద్ర, సీఎంహెచ్‌వో డా.రాజేష్, ఈఈలు, శ్రీనివాస్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహాజన్ సంపర్క్ యోజన కార్యక్రమం

**బిజెపి రాష్ట్ర ఎస్సి మోర్చ అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్**

**మామునూర్ జూన్23 ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా వర్ధన్న పేట అసెంబ్లీ 43వ డివిజన్ బూతు నెంబర్ 149 నక్కల పల్లిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది ఏళ్ల పాలన సందర్భంగా మహాజన సంపర్క్ యోజనలో భాగంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా వారి మిత్రపటానికి పూలమాలవేసి మొక్కలు నాటారు. బన్న ప్రభాకర్ మాట్లాడుతూ బిజెపి పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకులు శాకు ప్రసాద్ ముఖర్జీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అలాగే కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని నిరంతర పోరాటం చేసి అమరుడైనాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మన్నె సాంబయ్య, ఎర్ర రాములు, ఊసిల్ల సుధాకర్, బన్న అనిల్, బన్న నాగరాజు, ఎడ్ల ఐలయ్య, బన్న ఐలయ్య, తరుణ్ గిరి, చేదుల విష్ణు అరుణ్ పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న చరవాణిలను అప్పగించిన ఇన్స్పెక్టర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఆసుకొని పరిస్థితిల్లో గత నెలలో 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన నంబి శైలజ, ప్రభాకర్ వీరి మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. ఇట్టి మొబైల్‌ఫోన్స్‌ను సీఈఆర్ పోర్టల్ ద్వారా మట్టెవాడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు శోధించి గురువారం రాత్రి పోగొట్టుకున్న వారికి అప్పగించడం జరిగింది. అంతేగాకుండా గతంలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన ఇన్స్ స్పెక్టర్ తన సిబ్బంది సహాయంతో దాదాపు 10 మొబైల్ పోన్లను శోధించిన అట్టి మొబైల్స్‌ను కూడా బాధితులకు ఇవ్వడం జరిగిందని ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఇలాంటి మొబైల్ మిస్సింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఎవరైనా మొబైల్స్ ఫోన్స్ పోగొట్టుకున్న, చోరీ అయినా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రామకృష్ణయ్య హత్యలో సూత్రధారులను వదిలిపెట్టారు..!

- సీబీఐ, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రామకృష్ణయ్య హత్యలో పాత్రధారులను అరెస్ట చూపెట్టారు కానీ సూత్రధారులను వదిలిపెట్టారని, అధికార పార్టీ అండదండలకు తలొగ్గి వారిమీద కేసు నమోదు చేయకపోతే సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోతే ప్రభుత్వమే దోషిగా నిలబడాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని పోచన్న పేట గ్రామంలో రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కేసులో అసలుసూత్రధారులు అధికార పార్టీకి సంబంధించిన ఉన్నత వర్గాలకు చెందిన వారే అన్నారు. అది సర్పంచ్‌ల కానుంచి మొదలుకొని సూత్రధారుల్లో ఎమ్మెల్యేకూడా ఉండడానికి అవకాశం ఉన్నదనే విషయం కుటుంబ సభ్యుల అభిప్రాయం అన్నారు. వెంటనే సూత్రధారులను బయటపెట్టి వారిమీద కూడా కేసు నమోదుచేసి ఎస్సీ ఎస్టీ యాక్టు పెట్టి సూత్రధారులను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ వారి అక్రమంగా నడిపిస్తున్న భూ దందాలను ఎదుర్కొనే విషయంలో ప్రజలను అప్రమత్తం చేసే విషయంలో లేదా రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేసే విషయంలో రామ కృష్ణయ్య పాత్ర కీలకమైందన్నారు. రాష్ట్రంలో సంచలనం లేపిన ఒక దళిత ఉన్నతా ధికారికి సంబంధించిన హత్య ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే కేసునమోదు చేయడంలేక విచారణకు ఆదేశించడమా ప్రభుత్వం తేల్చుకో వాలని అన్నారు. అదేవిధంగా కుటుంబానికి సంబంధించి చట్టపరంగా రావాల్సిన ఎస్సీఎస్టీ చట్టప్రకారం కోటిరూపాయల నిధి మంత్రి సహాయని నుంచి ఇవ్వాలని కోరారు. త్వరలో కమిషన్‌ను డీజీపీని హోంమంత్రిని కలిసి సూత్రదారులకు శిక్షపడేవిధంగా ముందుకు పోతామని ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి ఇనుముల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు చుంచు రాజు, అల్వాల నర్సింగరావు, జేరిపోతుల సుధాకర్, సందెన రవీందర్, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం



పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలన పూర్తయి తొమ్మిదేళ్ల పూర్తయిన సందర్భంగా సుపరిపాలనను పురస్కరించుకుని మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటు పబ్బంగ గడుపుతుందని అన్నారు. దేశంలో ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు కావాలనే లక్ష్యంతో అంత్యోదయ వ్యక్తి అభివృద్ధే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, నాయకులు కడుదల నిరంజన్, పెనుగొండ సోమేశ్వర్, పూజారిమహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది జీపీకి వైకుంఠ స్వర్గరథం అందచేత



రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :

మండలంలోని వెల్ది గ్రామపంచాయతీకి రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన వీరమల్లరాజేశ్వర రావు వారి తల్లిదండ్రులు కీ.వీరమల్ల లక్ష్మి-శంకరయ్య జ్ఞాపకార్థం రూ.3లక్షల విలువైన వైకుంఠ స్వర్గరథం వాహనాన్ని శుక్రశారం విరాళంగా వెల్ది గ్రామానికి అందచేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వార్డుసభ్యులు గ్రామపెద్దల సమక్షంలో సర్పంచ్ కొయ్యడ మల్లేశ్‌కు వైకుంఠ స్వర్గరథం వాహనానికి సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా దాతలను గ్రామస్థులు అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, పెద్దగోని రాజు, కావటిరాజు, గువ్వ యాదలక్ష్మి, దర్శనాల రవి, పెండ్లి లావణ్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నోముల సాయిబాబా, కారోబార్ కొయ్యడ భిక్షపతి, రంగు శ్రీనివాస్, బత్తిని మల్లేశ్, పెండ్లి సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆరెళ్లసత్తయ్య, తాడూరి సత్తయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందచేత



పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కోతి అంజమ్మ ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి శుక్రవారం ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందచేశారు. ఈసందర్భంగా సంస్థ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు తమ ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా సహాయం అందచేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, ఏదునూరి మదర్, తొడుసు మల్లేశ్, జక్కులరాజు, అనంతుల పురుషోత్తం, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, అనుముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యేపూజలు



చిల్పూర్ జూన్ 23 ప్రభాతవార్త :

రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్స వాలలో భాగంగా నియోజకవర్గం లో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య 21రోజుల పాటు చేపట్టిన పల్లె ప్రగతి నివేదన యాత్ర కార్యక్రమం గురువారంతో ముగియడంతో చిల్పూర్ పల్లెనిద్రతో బుగులు వేంకటేశ్వరుడి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం, పార్టీ శ్రేణుల సహకారంతో విజయవంతంగా ముగిసిందన్నారు. ఈసందర్భంగా చిల్పూర్ దేవాలయ శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామికి ఎమ్మెల్యే రాజయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పార్టీ మూడవసారి అధికారంలోకి రావాలని స్వామివారిని కోరుకుని తలనీలాలు స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో గుట్ట చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, పార్టీ అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మండలపార్టీ ఉపాధ్యక్షులు వెలుపల గట్టయ్య, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, శ్యాంసుందర్, రంగుహరీష్, గడ్డమీది వెంకటస్వామి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, మోతె శ్రీను, బొల్లం వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం



చిల్పూర్, జూన్ 23 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో 15లక్షల వ్యయంతో జడ్పీ నిధుల ద్వారా నూతనంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీపనులకు జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమా సమ్మయ్య, మండల రైతు కోఆర్డినేటర్ యాదగిరి, ఎంపీటీసీ సంపత్, గజ్జెల దామోదర్, వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 23 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాదని జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంపత్‌రెడ్డి మాట్లాడారు. గురువారం కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి కారణమేమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏవిధంగా అభివృద్ధి చెందిన విషయం కాంగ్రెస్ నాయకుల కళ్లకు కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందలేదని, తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ప్రజాధనం ఎక్కడ దుర్వినియోగం జరిగిందో రుజువు చేయాలన్నారు. కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం ఏ పార్టీకూడా హర్షించలేదని పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణ సోనియాగాంధీ ఇవ్వలేదని కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. సోనియాగాంధీ వల్లనే 12మంది అమరులయ్యారని, దొంగే దొంగ అన్నట్లు కాంగ్రెస్‌పార్టీ నాయకుల పరిస్థితి ఉందన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే కాంగ్రెస్‌నాయకులను బీఆర్ఎస్ కార్యకర్తలు తరిమికొడతారని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్‌లు తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రంరాజు, బెల్లపు వెంకటస్వామి, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లాచందర్‌రెడ్డి, తోట సత్యం, మునిగెల రాజు, బాలరాజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న జరిగే మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :

ఈనెల 25న సిద్దిపేటలో జరిగే మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ జిల్లా మేదరి మహేంద్రసంఘం అధ్యక్షుడు నీలం సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు రేపాల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయనహాజరై మాట్లాడుతూ ఈనెల 25న సిద్దిపేట జిల్లకేంద్రంలో మేదరి సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర కార్యవర్గం అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం మహోత్సవానికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని మేదరి మహేంద్రసంఘం నాయకులు కుటుంబ సభ్యులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు కృష్ణమూర్తి, టి.నరసింహులు, టి.రవి, టి.రాజు, షేర్ల విజయుడు, కల్లూరు భిక్షపతి, సోమయ్య, సారంగం, రేపాల శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చిల్పూర్, జూన్ 23 ప్రభాతవార్త :

మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కనకం అఖిల్ రోడ్డుప్రమాదంలో మృతిచెందగా ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి, అలుగు అశోక్, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం అమలు చేస్తున్న పథకాలను వివరించిన గొట్టేముక్కల సురేష్ రెడ్డి

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన " ఇంటింటికి బిజెపి " కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఓదెల మండలం మడక గ్రామంలో బూత్ నెంబర్లు 153, 154 పరిధిలో ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్ళి సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుండి 30 వరకు ప్రతిరోజు బూత్ పరిధిలో 100 కుటుంబాలను కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 ఏండ్ల సుపరిపాలనలో సాధించిన అద్భుతాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని, పార్టీ ఆదేశానుసారం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని మడక 153, 154 వ బూత్ పరిధిలో 100 కుటుంబాలను కలిసి కరపత్రాలు పంచి, డోర్ స్టిక్కర్లు అంటించి ప్రతి ఒక్కరి మొబైల్ నుండి 9090902024 నంబర్ కి మిస్‌కాల్ ఇప్పించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించడం తో పాటు రాష్ట్ర సిఎం కేసీఆర్ చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో బిజెపి కి ఓటు వేయాలని, తెలంగాణ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని సురేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక నర్సింహ చారి, పూదరి సందీప్, మాజీ ఎంపిటిసి మాటూరి రవి, తూడి సంపత్, నోముల రమణా రెడ్డి, నెదురు రాజయ్య, కోరుకంటి వంశీ, సిరిసెటి కిరణ్; నెదురు రాజు, గోసిక విష్ణు, కునారపు మధునయ్య, రాయననేని నర్సయ్య, తుడి రాజయ్య, నూనె రాజు, ఐత రాములు, తుడి అజయ్, బండారు భీమయ్య, గజర్ల రాజమల్లు, మ్యాకాల సూచిత్, చందు రెడ్డి, వాసం మహేష్, పెరవేని రాకేష్, మేకల సోను, గోశిక రాజయ్య, ఆనంద్, ప్రమోద్, మనోహార్ పాల్గొన్నారు.



# పోతారంలో గ్రామాన్ని దత్తత తీసుకున్న వైద్య కళాశాల విద్యార్థులు



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం పోతారం పల్లె ధవాఖానా లోని 150 కుటుంబాలను 3 ఏళ్ళ పాటు వైద్య విద్యార్థులు దత్తత తీసుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలకు చెందిన జూనియర్ వైద్య విద్యార్థులు తమ వైద్య విద్య శిక్షణలో భాగంగా శుక్రవారం మండలంలోని పోతారం గ్రామంలోని 150 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఈ మేరకు ప్రతి విద్యార్థి దత్తతలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబాలోని సభ్యులందరి ఆరోగ్య సమస్యలు, వ్యాధుల వివరాలను మొదటి దశలో నమోదు ప్రారంభించారు. తిరిగి నెల తర్వాత రెండవ దశ సర్వేలో ఆరోగ్య వివరాలను సమగ్రంగా రూపొందించి ప్రతి నెల కుటుంబాన్ని సందర్శించి మూడు ఏళ్ళ కాల పరిమితిలో ఆయా కుటుంబాల ఆరోగ్య పరిరక్షణపై పూర్తిస్థాయిలో అవగాహన పొందడంతో పాటు తీసుకోవాల్సిన చికిత్సలను వైద్య సేవలపై అవగాహన కల్పిస్తారు. ఇలా మూడేళ్ళలో ప్రతి కుటుంబాన్ని సంపూర్ణ ఆరోగ్య కుటుంబంగా తీర్చిదిద్దడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాల్సి ఉంటుంది. దత్తత కుటుంబాల సర్వే కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాసమల్ల హరీష్, ఎంపిటిసి గంగాధర్, పల్లె దవాఖానా వైద్యురాలు రాధ, మెడికల్ కళాశాల హెచ్‌ఓడి రాహుల్, సూపర్‌వైజర్ రత్నాకర్, పోతారం ఆరోగ్య ఉప కేంద్రం ఏఎన్ఎం శైలజ రాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


## సింగిల్ విండో చైర్మన్ పై వీగిన అవిశ్వాసం



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
సింగిల్ విండో చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి పై శుక్రవారం అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్మన్ పై గత నెల పాలకవర్గ సభ్యులు అవిశ్వాసం ఏర్పాటు చేయాలని తీర్మానించి సంబంధిత డిసిఓ కి నోటీస్ అందజేశారు. నోటీసులు స్వీకరించిన డిసిఓ శ్రీమాల శుక్రవారం బలనిరూపణ సమావేశానికి హాజరు కావాలని నోటీసులు అందజేశారు. దీంతో సహకార సంఘం డిసిఓ ఎన్నికల అధికారి శ్రీమాల నిబంధనల మేరకు అవిశ్వాస సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 8 మంది డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాక నిబంధనల ప్రకారం టు బై థర్డ్ మెజార్టీని 9 మంది డైరెక్టర్లు హాజరు కావాలని, 8 మంది డైరెక్టర్లు హాజరవడంతో ఎన్నికల అధికారిని ఇచ్చిన గడువు వరకు వేచియుండి అనంతరం చైర్మన్ అవిశ్వాసం వీగి పోయిందని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా డిసిఓ శ్రీమాల మాట్లాడుతూ.... మరో ఏడాది పాటు అవిశ్వాసం పెట్టే అవకాశం, తాము ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అవిశ్వాస సమావేశం నిర్వహించామని వివరించారు. ప్రస్తుత చైర్మన్‌గా కేతిరి మధుకర్ రెడ్డి కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ శైలజ, నోడల్ ఆఫీసర్ రామచంద్రం, సీనియర్ ఇన్స్పెక్టర్ రమ్య, సంఘం సీఈవో వేణుమాధవ్, అసిస్టెంట్ సీఈవో పోలు వీరస్వామి, సిబ్బంది సతీష్, మహేందర్ ఉన్నారు. ఈ ఎన్నికకు స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో పిఏసిఎస్ కార్యాలయం ఎదుట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల కేంద్రంలో ఓదెల మండల విద్యవనరుల కేంద్రంలో ఎంఈవో ఆరెపల్లి రాజయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ ఆవిర్భావ దశాబ్ద ఉత్సవాలలో విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అలాగే ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి, ఓదెల, శ్రీరాంపూర్ ఎంఈవో ఆరెపల్లి రాజయ్య చేసిన సేవలను గుర్తించి ఈనెల 20న పెద్దపల్లిలో సన్మానం చేశారు. జిల్లాలో ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా సన్మానం పొందిన ఆరెపల్లి రాజయ్య ను శుక్రవారం ఓదెల మండల విద్యా వనరుల కేంద్రంలో ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్, సిసిఓ లగిశెట్టి కుమార్, సీఆర్పీలు ఆది తిరుపతి, ఓంకార్, రాజేందర్, రజిత పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## అంతర్జాల క్విజ్ కార్యక్రమంలో యువత పాల్గొనాలి

### -చింతాక్రాంతి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాక్రాంతి మాట్లాడుతూ.. ప్రియాకం గాంధీ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో యువత మేధస్సను వెలికితీయడానికి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతకు రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్విజ్ కార్యక్రమంలో పాల్గొనడానికి జూలై 1వ తారీకు వరకు మీ మొబైల్ నెంబర్ నుండి 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వగా, ఫోనుకు ఒక లింక్ వస్తుంది. ఆ లింకును క్లిక్ చేయగా రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ కార్యక్రమం పేజీ ఓపెన్ అవుతుంది. ఈ పేజీలో పేరు డీటైల్స్ ఎంటర్ చేసి రిఫరల్ ఐడి 1129 ఎంటర్ చేయాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఉత్తీర్ణత సాధించిన మొదటి మహిళకు ఎలక్ట్రిక్ స్కూటీ, మొదటి 40 మందికి ల్యాప్ టాపులు, స్మార్ట్ ఫోన్లు, ట్యాబులు, స్మార్ట్ వాచులు, పవర్ బ్యాంకులు తదితర బహుమతులు గెలుచుకునే అవకాశం ఉన్నందున యువతను అధిక సంఖ్యలో చేర్పించాల్సిన బాధ్యత యూత్ నాయకులతే అని అన్నారు. కాబట్టి యువత కూడా రాజీవన గాంధీ అంతర్జాల క్విజ్ పరీక్షలో పాల్గొని సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, యూత్ నాయకులు చాపల కిషన్ రెడ్డి, పొన్నం సాయి, సతీష్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నిరసన కార్యక్రమంలో ముదిరాజ్‌లు పాల్గొనాలి



**చెన్నారావుపేట, జూన్ 23, ప్రభాతవార్త**
మండలంలోని ముదిరాజ్‌లు నేటి నిరసన కార్యక్రమానికి కులబాంధవులు అత్యధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని చెన్నారావుపేట మండల అధ్యక్షుడు హంసవిజయరామరాజు ఒక ప్రకటణలో తెలిపారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని హుజురాబాద్‌లో జరిగిన సభలో ప్రజలు నిలదీస్తున్న దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ అయినా జిఎస్ఆర్ యూట్యూబ్ ఛాన్ కెమెరామాన్ కౌశిక్‌రెడ్డి తన స్థాయి మరిచి హుజురాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్బందించి కులం పేరుతో పత్రికల్లో రాయలేని బాషలో దుర్భశాలాడినందుకు న్భిందించి కొట్టినందుకు నిరసన తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటి పిలుపు మేరకు మార్చి 24 శనివారం రోజున నర్సంపేట పట్టణంలో ఉదయం 10గంటలకు జరిగిన నిరసన కార్యక్రమంలో ముదిరాజ్ కులబాంధవులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కబ్జాకు గురైన దారిని పునరుద్దరణ చేయాలి

## కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి డిమాండ్

*కమలాపూర్ జూన్23 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని మొగిళి చర్ల లచ్చమ్మ ఇంటికి దారిని పునరుద్దరణ చేయాలని తెలంగాణ తల్లి విగ్రహం నుండి హన్మకొండ కలెక్టర్ కార్యాలయం వరకు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు గురుమిల్ల రాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం మొగిళి చర్ల లచ్చమ్మ కుటుంబంపై తమ కులానికి చెందిన మొగిళి చర్ల బిక్షపతి (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) వారి ఇంటిపై దాడి చేసి గాయపరిచి వారి ఇంటి దారిని కబ్జాచేశాడు. ఈ విషయంలో భాదితులు కమలాపూర్ పోలీస్




స్టేషన్లో పిర్యాదు చేస్తే భాదితులపైనే తిరిగి అక్రమ కేసులు బనాయించి నిందులను వదిలేశారని అన్నారు. తమకు న్యాయం కావాలని మండల తహాశీల్దార్, పంచాయితీ అధికారి, గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రెటరి, రాష్ట్ర ముఖ్య మంత్రి, మానం హక్కుల కమీషన్ వరకు పిర్యాదు చేశారని తెలిపారు. మానవ హక్కుల కమీషన్, జిల్లా కలెక్టర్ విచారణ జరిపి బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చినా ఇప్పటికి భాదితులక న్యాయం జరగ లేదని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి వారికి అండగా ఉంటుందని రెండు రోజుల పాదయాత్ర చేసి వారి కుటుంబానిక న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాలను మేధావులను బుద్ధిజీవులను కలుపుకుని పోరాటం చేస్తామని మెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కన్వీనర్ తంపుల మొగిళి, రాష్ట్ర కమిటి సభ్యులు గోవిందు, మోహన కృష్ణ, సావిత్రి బాయి పూలే మహిళా సంఘం అధ్యక్షురాలు గన్నారం సరోజన, విజయమ్మ, జైభీమ్ పూలే అషోసియేషన్ నాయకులు గాదర్ల చిన్నా, తదితరులు పాల్గొన్నారు

## నవోదయ సీటు సాదించిన అభ్యాస్ విద్యార్థిని నైతిక

*తొర్రూరు రూరల్, జూన్23, ప్రభాతవార్త*



దేశంలోనే అత్యున్నతస్థాయి పాఠశాలలైన నవోదయ పాఠశాలలో అర్హత సాదించిన విద్యార్థిని డ్యాగ నైతికను అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్‌రెడ్డి అభినందించారు. నర్సరీ నుండి 5వ తరగతి వరకు మా పాఠశాలలో చదివిన నైతిక నవోదయలో సీటు సాదించడం సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాదించాలని ఆమె తల్లిదండ్రులు డ్యాగ ఉదయ్‌కుమార్, అనితలను అభినందించారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయమైన చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సుమలత, ఇంచార్జ్ శివకుమార్, ఉపాద్యాయులు యాకుబ్‌పాషా, డాక్టర్ షేక్‌అలీ, సుభాష్, విజయ్, రాకేష్, మౌనిక, ప్రశాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 6నుండి నిరవదిక సమ్మె

*తొర్రూరు రూరల్, జూన్23, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధికసమ్మెలో దిగుతున్నారని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి తెలిపారు. శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రముఖ్యమంత్రి గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామిలు అమలుచేయని కారణంగా సమ్మె చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీకు, గుండాల సోమనర్సయ్య, యాకయ్య, సందీప్, ప్రశాంత్, వెంకన్న, వీరు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో కాడేద్దు మృతి

*నెల్లికుదురు, జూన్23, ప్రభాతవార్త*

ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై కాడెద్దు మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలోని నైనాల గ్రామంలో చోటుచేసుకుంది. రైతు నాయిని శ్రీపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాన్స్‌ఫార్మర్ సమీపాన ఎద్దు మేత మేస్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు ఎర్త్‌వైర్‌కు విద్యుత్తు ప్రసారం కావడంతో షాక్‌కు గురైన కాడెద్దు అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. కాడెద్దు విలువ సుమారు 60వేలు ఉంటుందని, ప్రభుత్వం తక్షనమే సాయం అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.



## మండలంలోకాంగ్రెస్ గ్రామ బూత్ కమిటీలు ఎన్నిక

*హసన్‌పర్తి జూన్23 ప్రభాతవార్త:*



వర్ధన్నపేట నిజయోజకవర్గం లోని పలుగ్రామాల్లో కాంగ్రెస్ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆదేశల మేరకు హాసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగేళ్లపల్లి తిరుపతి ఆధ్వర్యంలో భైరాన్ పల్లి, కొత్తపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన కుమారస్వామి, రుద్రారపు అనిల్, యూత్ అధ్యక్షులు రామకష్ణ, జట్టి శంకర్, కూనూర్ నాగరాజు, భైరి రాజిరెడ్డి, సంగీన బోయిన వినోద్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాధారాన కాన్పు నిర్వహించిన 108 సిబ్బంది

### క్లిష్టతరమైన పరిస్థితిని చేదించిన 108 సిబ్బంది

*వేలేరు జూన్23 ప్రభాతవార్త:*



ఆపదలో ఆదుకునే 108కి నిలువెత్తు నిధర్శనం వేలేరు మండలానికి చెందిన 108 వాహనం సబ్బంది ఉన్నారనటంలో అతిశయోక్తి లేదు. శుక్రవారం ఉదయం మండలం శోడషపల్లి గ్రామానికి చెందిన ఓ నిండు గర్భినీకి పురటి నొప్పులు రావడంతో 108కి సమాచారం అందించారు. సకాలంలో స్పందించిన సిబ్బంది చికిత్స నిమత్తం ప్రభుత్వ మొటర్నటీ ధవాఖానాకు తరలిస్తున్న మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో సంబందిత వైధ్యులు అన్వేశ్ సలహా సూచనల మేరకు పాపపేగు మెడకు చుట్టుకుని ఉందని గమనించిన ఎమెర్జెన్సీ సిబ్బంది అత్యవసర మెడికల్ టెక్నిసియన్ విధ్యాసాగర్, రహీముద్దీన్ సహాయంతో క్లిష్టతరమైన కానుపును సాధారన కానుపును చేసి గ్రామస్తుల మన్ననలను అందుకున్నారు. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## కట్టెకోలను సత్కరించిన కల్వకుంట్ల

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

భారత జాగృతి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బొగ్గులకుంట తెంగాణ సారస్వత పరిషత్‌లో రెండు రోజులపాటు సాహిత్య సభలను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు సభలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కవులను సంస్థ సత్కరించింది. ఈ సభలకు హాజరైన ఖమ్మంకు చెందిన ప్రముఖ కవి, జర్నలిస్ట్ కళాభారతి ఉపాధ్యక్షులు, కళావేదిక ఉపాధ్యక్షులు కట్టెకోల చిన నరసయ్యను ఎమ్మెల్సీ, భారత జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మెమెంటోతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, రాష్ట్ర గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌లు నరసయ్యను అభినందించారు.

## జిల్లాకేంద్రంలో ఒలంపిక్ డే రన్

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 23 - ప్రభాతవార్త:*

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యువజన క్రీడల కార్యాలయం, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 37వ ఒలంపిక్ డే రన్ 2023ను జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పుట్టా శంకరయ్యలు ఒలంపిక్ జ్యోతిని వెలిగించి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. కొత్తగూడెం క్రీడలకు పెట్టింది పేరని, జిల్లా నుంచి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయితో పాటు సీఎం కప్‌లో భాగంగా రాష్ట్ర స్థాయిలో 7 పతకాలు సాధించి మన జిల్లాకు పేరు తేవడం జరిగిందని అన్నారు. జిల్లాకు ఎక్కువ పతకాలు వచ్చేల క్రీడల శాఖ ద్వారా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్‌కుమార్, తిరుమలరావు, లక్ష్మయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీలు కృష్ణారావు, రమేష్, ఉదయ్, కాశీహుస్సేన్, జాన్సన్, ఇమాం, శ్రీధర్, మొగిలి, స్వాతిముత్యం, హనుమంతు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మీ పథకం అమలు చేయాలి

*సుజాతనగర్, జూన్ 23 - ప్రభాతవార్త:*

అర్హులైన ప్రతీ పేదవారికి గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు వీర్ల రమేష్ అన్నారు. శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుజాతనగర్ మెయిన్‌రోడ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సునీల్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గృహలక్ష్మీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు చొప్పున అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన రేట్లు పరిగణలోకి తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షలు రూపాయలు దేనికీ సరిపోవని అన్నారు. మండల వ్యాప్తంగా రాఘవాపురం సీతంపేట, అంజనాపురం గ్రామాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మీ పథకం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమల్ల భాస్కర్, సోలం నాగరత్నమ్మ, పాల్గొన్నారు.

## ఉన్నతస్థాయికి ఎదిగిననాడే కన్నతల్లిదండ్రులకు గౌరవం



గార్ల, జూన్22 (ప్రభాతవార్త): అహర్నిషలు కష్టపడి చదివించిన కొడుకు ప్రయోజకుడై ఉన్నతస్థాయికి ఎదిగినపాడే కన్నతల్లిదండ్రులకు సమాజంలో గర్వం, గౌరవంగా ఉంటుందని గోపాలపురం ప్రముఖులు ఇమ్మడి గోవిందు, పాఠశాల ప్రదానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు అన్నారు. గ్రామానికి చెందిన పాఠశాల శ్రేయోభిలాషి ఇమ్మడి గోవిందు తన రెండవ కుమారుడు రామకృష్ణను ఉద్యోగరిత్య దక్షిణ ఆఫ్రికాకు పంపినందుకు గోపాలపురం ఉన్నతపాఠశాలలో ప్రదానోపాధ్యాయుల అధ్యక్షతన విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు లక్ష్యంగా ఉన్నత చదువులు పూర్తిచేసి సమాజానికి ఆదర్శంగా ఎదిగిన కొడుకుతో గ్రామానికి, చదువుకున్న పాఠశాల, తల్లిదండ్రులకు ఎంతో గొప్పగా ఉంటుందని, విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు మొకాళ్ళ రామచంద్రు, భాస్కర్‌రావు, భూక్యశివ, రాజేశ్వరీ, వీరభద్రం, వీరన్న, వీరస్వామి, విద్యార్థులు, తదితరులున్నారు.

## చిరస్మరణీయుడు చంద్రకృష్ణమూర్తి




గార్ల, జూన్23 (ప్రభాతవార్త): దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తు, ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమాలు చేసిన న్యూడెమక్రసి నాయకులు చంద్రకృష్ణమూర్తి అలియాస్ ఎల్లన్న చిరస్మరణీయుడని మద్దివంచ సర్పంచ్ కుషిని బాబురావు, న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. ఎల్లన్న 27వ వర్ధంతి సందర్భంగా మద్దివంచ గ్రామంలో కుషినిబాబురావు, మండల కేంద్రంలో సక్రు వేర్వేరు కార్యక్రమాల్లో వారు ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రతిఘటన పోరాటాలకు కేంద్రబిందువై రైతుకూలీ, రైతాంగ సమస్యలపై గొంతెత్తి ప్రతిధ్వనించాడన్నారు. ఆశయాల సాధనకోసం ప్రాణాలర్పించిన ఎల్లన్న ఆశయాల సాధనకోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనాఉందని సూచించారు. ఈకార్యక్రమంలో గౌనిభద్రయ్య, గౌనిమల్లేషం, పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్, వెంకన్న, శ్రీరాములు, వెంకన్న, రాంబాబు, రోషయ్య, మాన్యనాయక్, గణేష్, విసక్రు, పివైఎల్ నాయకులు జగన్, లాల, నబి, వెంకటేశ్వర్లు, భద్రిజీ, శ్రీను, తదితరులున్నారు.

## విద్యుద్ఘాతానికి గుర్రై పాడిగేదే మృతి

గార్ల, జూన్23 (ప్రభాతవార్త): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తగిలి పాడిగేదే అక్కడిక్కడే మృతి చెందిన విషాదసంఘటన శుక్రవారం పూమ్యతండా గ్రామంలో జరిగింది. బాధిత



రైతు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పూమ్యతండా గ్రామానికి చెందిన మహ్మద్ ఖాజా తన పాడిగేదేను పోలానికి తీసుకెళ్తున్న క్రమంలో గ్రామంలోని కరెంట్ స్థంబానికి గేదే తగలడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గుర్రై అక్కడిక్కడే మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని సేవాలాల్‌సేనా మండల యూత్ అధ్యక్షులు, బిఆర్ఎస్ యూత్ వైస్‌ప్రసిడెంట్ గుగులోత్ సాయికుమార్ డిమాండ్ చేశారు.

## రైతు రుణమాఫీ చేయాలి




బయ్యారం, జూన్23, (ప్రభాతవార్త) రైతులకు ఇచ్చిన మొత్తం రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని అఖిలభారత రైతుకూలీసంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయసీజన్ ప్రారంభమైనప్పటికీ విత్తనాలు, ఎరువులు, రుణాలపై క్షేత్రస్థాయిలో ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకటించలేదన్నారు. ఏరువాక ప్రారంభంలో విత్తనాలు సిద్దంచేయాలని, నాణ్యమైన విత్తనంతోపాటు 30శాతం అధికదిగుబడి వస్తుందని గతంలో రైతు తనకు కావాల్సిన విత్తనాన్ని సాగుభూముల్లో నుండే ఉత్పత్తిచేసుకునేవాడన్నారు. గతంలో ప్రభుత్వ సంస్థలైన తెలంగాణ విత్తనాభివృద్ధిసంస్థ, మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెయిడ్ రైతులకు కావాల్సిన విత్తనాలను సరఫరా చేసేవని ఇప్పుడు ఆ సంస్థలన్ని మోన్‌శాంటో, మహికో కంపెనీల చెతుల్లో బంధీ అయ్యాయన్నారు. తక్షణమే రైతులందరికి పెట్టుబడికి కావాల్సిన రుణసౌకర్యం అందించాలని, కౌలురైతులతోపాటు పోడు సాగుదారులందరికి ఇన్‌పుట్ సబ్సిడిలపై విత్తనాలు ఇవ్వాలన్నారు. సమగ్రపంటలబీమా పంటలన్నింటికి వర్తింపజేయాలని, పోడుసాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, కొత్తరామదాసు, నందగిరి సత్యం, దార పాపారావు, సహదేవ్, రమేష్, మల్లేశం, బిక్షం, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, తులిస్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు




కురవి, జూన్23, (ప్రభాతవార్త) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో దొంతు రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు దాసోహమై ప్రజారంగ సంస్థలను కారుచౌకగా అమ్మి సంపన్నుల దగ్గర సంపదపోగుపడేవిధంగా పేదవాడు మరింత పేదవానిగా దిగజారడానికి కారణమవుతున్నారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించకుండా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా విద్వేషపూరిత విభజన రాజకీయాలతో ఓట్లు దండుకోవడానికి పన్నుతున్న దుష్ట ప్రయత్నాలకు ప్రజలు బుద్దిచెప్పాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం దశాబ్ధిఉత్స వాల పేరుతో అర్భాటాలు నిర్వహిస్తూ ప్రజా ఆకాంక్షలను తుంగలో తొక్కి ప్రజలకు మౌళికవసతుల కల్పనలో ఏమాత్రం చిత్తశుద్ది లేకుండా నియంతృత్వ విధానాలతో తెలంగాణ ఆకాంక్షలను అణిచివేసే ప్రయత్నాలను ప్రగతిశీల ప్రజాస్వామ్య వాదులు తిప్పకొట్టడానికి సంఘటితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొగుల శ్రీనివాస్, కర్లం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, తురక రమేష్, గురువయ్య, కొమరయ్య, సారయ్య, ఉప్పలయ్య, సత్యం, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పునప్రతిష్ట 16రోజుల పండుగ



కురవి, జూన్23, (ప్రభాతవార్త) బొడ్రాయి పునప్రతిష్ట జరిగి 16రోజులు కావడంతో శుక్రవారం పదహారురోజుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయికి నూతన వస్త్రాలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయి నిర్వహించిన బుక్క వీరస్వాతి దంపతులు అన్నదానం చేశారు. గంగమ్మతల్లి, ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నుతక్కి నర్సింహారావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## టిడిపి మానుకోట పార్లమెంట్ అధ్యక్షులుగా కొండపల్లి



మహబూబాబాద్, జూన్23, (ప్రభాతవార్త) తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులుగా కొండపల్లి రాంచందర్‌రావు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామక పత్రాన్ని అందజేశాడు. రాంచందర్‌రావు మాట్లాడుతూ.. పార్టీ మానుకోట పార్లమెంట్ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్‌బ్యూరో సభ్యులకు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో ప్రతి నాయకున్ని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## శిధిలావస్థలో ఉన్న గృహాల అనుమతిపత్రాలు సమర్పించాలి

మహబూబాబాద్, జూన్23, (ప్రభాతవార్త) వర్షాకాల సీజన్ సమీపించినందున ప్రమాదాలు జరుగకముందే శిధిలావస్థలో ఉన్న గృహాల అనుమతి పత్రాలు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని తద్వారా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ప్రకృతి వైపరిత్యాల కారణంగా కులిపోవుటకు అవకాశం ఉన్న పురాతన, శిధిలావస్థలో ఉన్న ఇండ్ల వలన ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగే ప్రమాదం ఉన్నట్లైతే మరామత్తులు చేసుకోవాలన్నారు. అట్టి గృహాల వలన చుట్టుప్రక్కల వారికి కూడా ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ఎమైనా ప్రమాధాలు జరిగితే ఇంటి యజమానిపూర్తి బాధ్యత వహించాలన్నారు. స్వచ్ఛందసంఘాలు, ప్రజాప్రతినిధులు పట్టణంలో ఎక్కడైనా శిధిలావస్థలో ఉన్న గృహాలు మీ దృష్టికి వస్తే అట్టి వివరాలను కార్యాలయంలో తెలుపాలన్నారు. ప్రజలు పురపాలక సంఘానికి సహకరించి శిధిలావస్థలో ఉన్న గృహనిర్మాణ అనుమతి పత్రాలు, నిర్మాణ ధృఢత్వ ధృవీకరణ పత్రాలు కార్యాలయంలో సమర్పించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## 27న సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్, జూన్23, (ప్రభాతవార్త) ఈ నెల 27న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మండలప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## మహర్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి


మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్23, (ప్రభాతవార్త) విద్యాను వ్యాపారంగా మార్చిన మహర్షి, ఇతర ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపును రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్, సహాయ కార్యదర్శి సింహాద్రిలు డిమాండ్ చేశారు. శుక్రవారం డిఈవో రామారావుకు వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎంఈవో పుల్‌చంద్‌ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఒకవైపు విద్యాహక్కుచట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తూ ఫీజునియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తే వాటిని లెక్కచేయకుండాపుస్తకాలను పాఠశాలల్లోనే అమ్ముకుంటున్నారని, ప్రభుత్వ ఆదేశాలను, జిల్లా అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న మహర్షి విద్యాలయ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యనువ్యాపారం చేస్తూ పేద విద్యార్థుల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ కోట్ల వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతున్న ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలను వదిలిపెట్టే ప్రసక్తె లేదనివాటి గుర్తింపు రద్దు అయ్యేవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కదారి ప్రవీణ్, శ్రీకాంత్, నితిన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడైన గీతా కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

## సహృదయులు ఆర్థిక సహాయం అందించండి

నెల్లికుదురు, జూన్ 23, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి దివ్యాంగుడైన మండలంలోని మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన బాదితుడు కోటగిరి సతీష్ ప్రభుత్వాన్ని, స్వచ్ఛంద సంస్థలను రెండు చేతులెత్తి అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా బాదితుని సతీమణి మానసిక దివ్యాంగురాలు కోటగిరి రజితో కలిసి మాట్లాడుతూ.... ఊహించని ప్రమాధం తాటిచెట్టు పైనుండి పడటంతో అపరేషన్ చేయించినా, ఫలితం లేకుండా నడుం కింది బాగంతోపాటు రెండు కాళ్ళుకూడ



సచ్చుపడి ఎటూ కదులలేని నిస్సాయ స్థితిలో మంచానికి పరి మితం అయ్యాడని భోరునా విలపిస్తూ తెలుపు తున్నారు. కడుబీద స్థితిలో ఉన్నప్పటికి తాను ఏనాడు చేయి చాసి అడుగలేదన్నారు. కానీ పరిస్థితుల ప్రభావంతో మా కుటుంబ కష్టాలకు తీర్చడానికి దయా హృదయు లేవ్వరైనా స్పందించి తమకు ఆర్థిక చేయూతను అందించాలని వేడకుంటున్నామన్నారు. ఇన్ని బాదలు పడ్తున్న తనకు 8సంవత్సరాలు ఉన్న కూమార్తె ఉన్నారన్నారు. ప్రభుత్వం దయతలిచి దివ్యాంగులకు ఇచ్చే సహాయ ఉపకరణాలు, డబుల్‌బెడ్ రూం ఇల్లు, వీల్‌చైర్ అందచేయాలని వేడుకుంటున్నారు. ఎవ్వరైన దాతలు ఆర్థిక సహాయం అందించాలనుకుంటే తప ఫోన్ నెంబర్ 9705302093, స్టేట్ బ్యాంక్ ఖాత నెంబర్ 38645944988 అందచేయగలరని వేడుకుంటున్నాడు.

## సబ్సిడితో నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలి - ఏఐకెఎంఎస్

నెల్లికుదురు, జూన్ 23, ప్రభాతవార్త




రైతులకు ప్రస్తుతం విత్తనాల సీజన్ ఐనందున ప్రభుత్వం సబ్సిడితో నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరఫరా చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ యోగేశ్వర్‌రావుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం రైతు బంధు ఇస్తున్నామనే పేరుతో రైతులకు విత్తనాలు, ఎరువుల కు ప్రభుత్వం ఇచ్చే అన్ని రాయితీలను తొలగించిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన గత ప్రభుత్వాలు ఇచ్చిన మాదిరిగానే రైతులకు విత్తనాలు, ఎరువుల్లో రాయితీలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని, పోడు భూములకు పట్టాలిచ్చి, బ్యాంక్ రుణాలు అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ కార్యదర్శి జాటోతు బిక్షపతి, డివిజన్ సహాయ కార్యదర్శి అసోద యాకుబ్, మండల నాయకులు గుగులోతు హానుమ, మైసయ్య, ఎల్లయ్య, వెంకన్న, శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కేరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ప్రభుత్వడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మినర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలో నమోదై ఉన్న కార్మికుల పిల్లలకుఉచిత కేరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కోటేశ్వర్ రావు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులతో పరస్పరం చర్చించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధిక, నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారని, సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యచరణ రూపొందించి అమలు చేస్తున్నారని, 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ శిక్షణ, స్వయం ఉపాధిఅవకాశాలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మొత్తం 225 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వారు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు.

## రాజన్న భక్తుడికి ఫిట్స్

### - అందుబాటులో లేని బస్తీ దావాఖాన



వేములవాడ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. కింద పడిపోవడంతో తలకు బలమైన గాయం కావడంతో వెంటనే భక్తున్ని ఆలయ అంబులెన్స్ లో బందువులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. రాజన్న ఆలయ సమీపంలో ఆర్బాటంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానలో వైద్య సేవలు దొరకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం

వేములవాడ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణం లోని ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పీజులు వసూలు చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల విద్యాదికారికి సామాజిక కార్యకర్తలు నాగుల రాములు గౌడ్, కె గోపాల్, విజయ్, రాజేష్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు బలవంతంగా అడ్మిషన్ పీజు, యూనిపాం, బెల్టులు, పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. విద్యకు సంబందించి జరుగుతున్న వ్యాపారం ఆందోళనకు గురి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఇంటింటికి బిజెపి నేతల ప్రచారం

తంగళపల్లి, ప్రభాతవార్త :

మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సారంపల్లి గ్రామంలో బిజెపి నేతలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ 9090902024 కు మిస్డ్ కాల్ ఇప్పించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాము, శక్తి కేంద్రం ఇంచార్జి బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాధ వినయ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సిరిసిల్ల వంశీ, బరిగెల రాజు, తోకల కర్ణాకర్, వంగపల్లి శ్రీను, కోలా ఆదిత్య, వంగపల్లి మణితేజ, గుగ్గిళ్ళ సంజీవ్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గోవధ జరుగకుండ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

నర్సింహులపేట, జూన్ 23, ప్రభాతవార్త




బక్రీద్ పండుగను పురష్కరించుకుని చట్టవిరుద్ధంగా నిర్వహించే గోవధను జరుకుండ సంబందిత శాఖల అధికారులు చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేయాలని తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వస్రాం తండా శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రానున్న బక్రీద్ పండుగను పురష్కరించుకుని 10రోజుల ముందుగానే గోవదశాలలను గుర్తించి మూసివేయాలని డిమాండ్ చేశారు. బక్రీద్ పండుగకు ముందు, తరువాత అంతరించిపోతున్న ఆవులు, దూడెలకు షెడలను నిర్మించడం ద్వార పునరావాసం అందించడం జరుగుతుందని, ఈ విషయంలో ఎస్‌పిసిఏతో వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. పశువుల అక్రమవదకు పాల్పడుతున్న కసాయి కార్యక్రమాలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక పోలీస్ బృందాలు, టాస్కుఫోర్సు ను నియమించాలన్నారు. పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమలేష్ దాస్ మహారాజ్ ప్రధాన కార్యదర్శి, అఖిలేష్ భారత్ హిందూ మహాసభ, టిటిడి సభ్యులు, శివపార్వతి గోశాల కార్యదర్శి సుధాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.


## డబుల్ బ్రెడ్ రూం డ్రాలో రాని వారికి స్థలం కేటాయించాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

డబుల్ బ్రెడ్ రూం డ్రాలో పేర్లు వారికి స్థలంతో పాటు మూడు లక్షల రుపాయల అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఎదుట డబుల్ బ్రెడ్ రూం డ్రాలో రాని వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల జీవితలలో చెలగాటం ఆడుతుందని అన్నారు. పేదలకు డబుల్ బ్రెడ్ రూం ఇస్తాననా్న హామిని అమలు చేయడం లేదని అన్నారు. పది సంవత్సరాల నుండి ఇల్లు ఇవ్వకపోతే ఇంకెప్పుడు ఇస్తారని అన్నారు. పేదవాడు ఇంటికోరకు ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాలని అన్నారు. డ్రాలో రానివారికి స్థలంతో పాటు మూడు లక్షల రుపాయలు అందించకపోతే ఆందోళన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగమంటి ఎల్లారెడ్డి, సూరం పద్మ, సదానందం, రాజశేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# యువకుడి ఆచూకి కోసం కుటుంబ సభ్యుల ఆందోళన



**గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త**

ఇంటికి రావడం కోసం కొల్‌కత్తా నుండి ట్రెయిన్‌లో వస్తున్న యువకుడు మార్గమధ్యంలో కనిపించకుండా పోవడంతో అతని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ యువకుడి ఆచూకి కోసం కుటుంబ సభ్యులు, బంధువులు అన్ని కోణాల్లో ప్రయత్నిస్తున్నారు. ఉదో ్యగరీత్యా కొల్‌కత్తాకు వెళ్లిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అతను ప్రయాణిస్తున్న రైలు నుండి అదృశ్యమైన సంఘటన కుటుంబ సభ్యులను ఆందోళనకు గురి చేస్తున్నది. మండలంలోని రాములుతండాకు చెందిన నూనావత్ సదాశివుడు ఉద్యోగరీత్యా హనుమకొండలో స్థిరపడ్డాడు. కాగా అతని కుమారుడైన నూనావత్ వినయ్‌కుమార్ కొల్‌కత్తాలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నాడు. నెల రోజుల క్రితం వరకు ఇంటి నుండే తన విధులు నిర్వహించిన వినయ్ కుమార్ కంపెనీ పిలుపు మేరకు ఇటీవల కొల్‌కత్తాకు వెళ్లాడు. కాగా ఈనెల 21 రాత్రి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో కోరమండల్ ఎక్స్ ప్రెస్ ట్రెయిన్‌లో బయలు దేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రయాణంలో తండ్రితో మాట్లాడుతూ వస్తున్న వినయ్‌కుమార్ ఆరాత్రి కొంత దూరం వరకు ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్నప్పటికీ ఆ తర్వాత ఒక్కసారిగా అతని ఫోన్ పనిచేయడం ఆగిపోయిందన్నారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ ్యులు, బంధువులు ఆ తెల్లవారే విజయవాడకు వెళ్లి ఆరా తీయగా వినయ్‌కుమార్ బ్యాగ్ మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. వినయ్‌కుమార్ కనిపించకుండా పోయిన పరిస్థితిపై పోలీసులకు ఫిర్యాదు చేసారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు కూడా అతని ఆచూకి తెలియ ుకపోవడంతో రాములుతండా నుండి మరికొంత మంది విజయవాడ బయలుదేరి వెళ్లారు. వినయ్‌కుమార్ అదృశ్యం సంఘటనతో రాములతండాలో విశాదం నెలకొంది. శుక్రవారం రాత్రి వరకు కూడా వినయ్‌కుమార్ కుటుంబ సభ్యులు, బంధువులు అతని ఆచూకి కోసం గాలిస్తున్నట్లు తెలిసింది.

# విత్తనాల దుకాణాల వైపు రైతుల చూపు



**గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త**

రుతుపవనాల తాకిడితో రెండు రోజులుగా కురుస్తున ్న తొలకరి జల్లుల నేపథ్యంలో రైతులు విత్తనాల దుకాణాల వైపు క్యూ కడుతున్నారు. దీంతో మండల కేంద్రంలో ఉన్న ఎరువులు, విత్తనాల దుకాణాల్లో గురువారం ఒక్కసారిగా రైతుల సందడి పెరగడం కనిపించింది. గత కొన్ని రోజులుగా పత్తి, మిర్చి, మక్కజొన్న పంటల సాగు కొరకు దుక్కులు దున్ని వరుణుడి కరుణ కోసం ఎదురు చూస్తున్న రైతులు తొలకరి చినుకులు పడడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల కోసం దుకాణాలకు పరుగులు పెడుతున్నారు. అవకాశం ఉన్న రైతులు వరి నారు పెట్టేందుకు కూడా సిద్ధమవుతున్న క్రమంలో వరి వంగడాలను కూడా ఖరీదు చేసుకొని వెళుతున్నారు. పలు కంపెనీలకు చెందిన విత్తనాలు దుకాణాల్లో అందుబాటులో ఉంచగా ప్రత్తి, మక్కజొన్న, మిరప విత్తనాలను కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులతో గురువారం కొన్ని విత్తన దుకాణాల్లో రద్దీ ఏర్పడింది. వానాకాలం సాగుకు సంబంధించి ఈసారి వర్షాలు ఆలస్యంగా రావడంతో తొలుత కొంత కలవరపడిన రైతన్న రెండు రోజులుగా కురుస్తున్న జల్లులతో కొంత తేరుకున్నాడు. వ్యవసాయాధికారుల లెక్కల ప్రకారం మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం తీసుకుంటే 12 వేల ఎకరాల్లో వరి, 4వేల ఎకరాల్లో మిరప, 5వేల ఎకరాల్లో ప్రత్తి, 4వేల ఎకరాల్లో మక్కజొన్న, మరో 2 వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేయనున్నారు. వరి సాగుకు సంబంధించి సన్న ధాన ్యం సాగు వైపే రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయాధికారులు కోరుతున్నప్పటికీ రైతుల నుండి ఎప్పటిలాగానే మిశ్రమ స్పందన వచ్చే అవకాశం ఉంది. మండలంలో ఆగ్రోస్ కేంద్రాలతో పాటు మొత్తం 45 ఎరువులు, విత్తన దుకాణాలలో 450 మె ట్రిక్ టును ్నల కాంప్లెక్స్ ఎరువులు, 250 మెట్రిక్ టన్నుల దుక్కి మందు, 400 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయాధికారి రాకేష్ తెలిపారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు తమ పంటల్లో అధిక దిగుబడులు సాధించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. నాణ్యమైన విత ్తనాలు మాత్రమే ఖరీదు చేసి విత్తుకోవాలన్నారు.

# న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### ఉపా కేసులు ఎత్తివేయాలి

**కేసముద్రం, జూన్ 23, ప్రబాతవార్త**




పిఓడబ్ల్యు నాయకురాలు సంధ్యతో పాటు పలువురిపై పెట్టిన ఉపా కేసులు ఎత్తివేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేసారు. సిఎం ఆదేశాల మేరకే ఈ కేసులు బనాయించారని ఆరోపించారు. కేసముద్రం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఎన్డీ ఆధ్వర్యంలో శక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 152 మందిపై నమోదు చేసి ఉపా కేసుల గురించి ఏడాది తర్వాత బహిర్గమైందన్నారు. ఈ విశయం బయటపడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా మేధ్యావులు, రాజకీయ పక్షాల్లో నిరసన వ్యక్తం అయిందని, దీంతో హరగోపాల్‌తో పాటు మరో ఆరుగురిపై కేసులు ఎత్తి వేసారని, పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్యపై ఇతరులపై కేసము ఎత్తివేయకుండా ఉండటం ప్రజాద్రోహమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టం అంజయ్య, ఎండి మదార్, శివారపు శారద, ఎస్‌కె ఇమామ్, బెజ్జంకి బ్రహ్మాచారి, మునిగంటి సుధాకర్, బి రాజు, ఎల్లయ్య, ఎస్కే జమాల్, నరసింహచారి, హరి, హుస్సేన్, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధ పంథా రూపశిల్పి కృష్ణ



**గంగారం, జూన్ 23, ప్రభాతవార్త**

అతి, మితవా, అవకాశవాదాలను ఓడిస్తూ ప్రజాయుద్ధ పంథాను రూపొందించిన రూపశిల్పిగా డివి కృష్ణ నిలుస్తాడని సిపిఐఎంఎల్ ప్రజాపంథా కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. మండలంలోని కొడిసెలమిట్ట, పందెం గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన డివికృష్ణ ప్రథమ వర్ధంతి సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 22 నుండి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా డివికె ప్రథమ వర ్ధంతిని గ్రామ, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ:లో వ్యవసాయ రంగంలో వచ్చిన పెట్టబాడిదారీ విధానాల వల్ల వాణిజ్యపంటలే ఎక్కువగా పండడిస్తున్న తీరును గమనించాలన్నారు. 45 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత రంగా కార్మికుల దోపిడిపై అందరినీ ఐక్యం చేయడానికి జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి కృష్ణ అన్నారు. ఈనెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరరిగే రాష్ట్ర స్థాయి సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈక భిక్షం, కురసం రంగయ్య,జోగ రాములు, నాగేశ్వర్‌రావు, లక్ష్మయ్య, అశోక్, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త**

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన పడిగె వినోద ఉపాధి పనులకు వెళ్లి వడదెబ్బకు గురై మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీనాయక్ వారికి ఆర్థికసాయమందించారు. రెండురోజుల క్రితం మృతి చెందిన దొమ్మాటి రామాచారి కుటుంబ సభ ్యలను కూడా పరామర్శించిన మురళీనాయక్ మృతుడి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా సహాయ కార్యదర్శి అ్రెం వీరస్వామి, పూజరి శంకర్, హెచ్చు శివకృష్ణ, లక్ష్మీనారాయణ, మహేందర్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన పద్మశాలీలు

**కేసముద్రం, జూన్ 23, ప్రభాతవార్త**

కేసముద్రం స్టేషన్ మేజర్ పంచాయతి సర్పంచ్ భట్టు శ్రీనివాస్‌ను పద్మశాలి సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు శుక్రవారం కేసముద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ పద్మశాలి సంఘ అభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు సామల నర్స య్య, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, అనుమాండ్ల సమ్మయ్య, చిట్యాల వీరన్న, బత్తుల కృష్ణమూర్తి, వీరన్న పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**చెన్నారావుపేట, జూన్ 23, ప్రభాతవార్త**

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామ యూత్ సభ్యుడు బానోతు రాజేందర్(20) ఆరోగ్య సమస్యలతో మృతిచెందగా నర్స ంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి వెంట చెన్నారావుపేట మండల యూత్ నాయకులు, కాల్‌నాయక్‌తండా

# సగం రోడ్డు పార్కింగ్‌కే...!

### బ్యాంకు వద్ద పెరుగుతున్న రద్దీ

**గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహనదారులకు పార్కిగ్ పాట్లు తప్పడం లేదు. వాహనాలు నిలిపేందుకు వేరే స్థలాన్ని ఉపయోగించకపోవడంతో సగం రోడ్డు పార్కింగ్‌కే ఉపయోగిస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. బస్టాండ్ సెంటర్‌లో ప్రధాన రహదారికి ఒక పక్కన యూనియన్ బ్యాంక్‌తో పాటు ఇరువైపులా ఇతర వ్యాపార కౌంటర్లు, మీసేవ, ఆన్‌లైన్ కేంద్రాలు ఉండడంతో ఈ రోడ్డుపై సెలవు దినాలు మినహా మిగతా అన్నిరోజుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రధానంగా బా ్యంకు పనుల కొరకు వచ్చే వారి సంఖ్యే ఎక్కువగా ఉండడంతో అక్కడ వాహనాల పార్కింగ్‌కు అంటూ ప్రతే ్యక స్థలం లేకపోవడంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్డుపైనే పార్ ్క చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రత్యేకించి బుధవారం సంతరోజు ఈ ఏరియాలో రద్ది మరింత ఎక్కువగా ఉండి ఒకోసారి వాహనాల రాకపోకలకు కూడా అంతరాయం ఏర్పడుతున్నది. ఈ మధ్య కాలంలో జాతీయ రహదారి నిర్మాణం పనులు జరుగుతున్న క్రమంలో డివైడర్లు కూడా ఏర్పాటు చేయడం వల్ల పరిస్థితి కొంత ఇబ్బందికరంగా తయారైంది. బ్యాంకు నిర్వహిస్తున్న కాంప్లెక్స్‌తో పాటు పక్కనే ఉన్న కాంప్లెక్స్‌లో కూడా పలు దుకాణాలు ఉండడం వల్ల అటు బ్యాంకు పనుల కొరకు వచ్చేవారు, ఇటు వ్యాపార కేంద్రాల వద్ద కొనుగోళ్లకు వచ్చేవారు మొత్తం పెద్ద సంఖ్యలో ఉంటున్నారు. బ్యాంకు వద్ద గురువారం పెద్ద సంఖ్యలో రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయడంతో బ్యాంకుకు క్యాష్‌తో వచ్చిన వాహనాన్ని బ్యాంకు ముందు నిలిపే స్థలం లేక రోడ్డుకు అవతల వైపు (డివైడర్ దాటి) నిలిపి వారి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జనం రద్దీ కారణంగా పెరుగుతున్న పార్కింగ్ పాట్లు తప్పే విధంగా పక్కనే ఉన్న బస్టాండ్ ప్రాంగణంలో వాహనాలు నిలిపే విధంగా బ్యాంకు అధికారులు చొరవ తీసుకోగలిగితే సానుకూల పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. దీంతో రోడ్డును ఆక్రమిస్తూ వాహనాలు నిలిపే పరిస్థితి లేకుండా ఉంటుంది. రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకోక ముందే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.






## బిఆర్ఎస్‌తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

బిఆర్ఎస్‌తోనే గ్రామీణ ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివృద్ధిని సాధించాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద అన్నారు. శుక్రవారం మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీ పరిధిలోని సంద్రగూడెం గ్రామంలో సర్పంచ్ ఇస్లావత్ మౌనిక వినోద్ ఆధ్వర్యంలో నూతన సీసీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రహ్లాద హాజరై పూజారి కార్యక్రమాలు నిర్వహించి రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రహ్లాద మాట్లాడుతూ.. నేడు ప్రతి గ్రామంలో ఆశించినంత మేర అభివృద్ధి జరిగింది అంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ సర్పంచ్ భూక్యా మోహన్, లక్ష్మీపురం సర్పంచ్ లావుడ్య స్వాతివాగ, మాలోత్ గాంధీ, లావుడ్య గణేష్ లాల్, జర్పుల జగన్, లాకావత్ నర్సింహా, భూక్యా వెంకటేష్, లాకావత్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసిఆర్‌కు తెలంగాణ అమరవీరులకు నివాళ్లర్పించిన మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

తెలంగాణ మహోద్యమం సందర్భంగా ప్రాణాలర్పించిన అమరవీరులకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి, సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ సచివాలయం ఎదురుగా ప్రభుత్వం నిర్మించిన అమరవీరుల స్మృతి కేంద్రం అమరజ్యోతిని రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్, స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతో కలిసి హాజరై మంత్రి అవరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వారి దివ్య స్మృతికి ఎర్రరబెల్లి దయాకర్‌రావు నివాళ్లర్పించారు.





## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

**పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాత హేమలత అందించిన సుమారు రూ.7500విలువగల నోటుపుస్తకాలు, పలుకలు, పెన్నులు, పెన్సిల్స్ శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకాంతరావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పి.శోభరాణి, పాఠశాల హెచ్ఎం పోగు ఆంజనేయులు, ఎస్ఎంసీ చైర్మన్ గుండె సోమయ్య, ఉపాధ్యాయ బృందం సిహెచ్.శ్రీనివాస్, ఎ.సంధ్యారాణి పాల్గొన్నారు.













